ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 13, మార్చి 2023 16 పేజీలు




## మార్చి 20 నుంచి 30 వరకు పోలీస్ యాక్ట్ అమలు

- సీపీ విష్ణు ఎస్. వారియర్

16లో...




మూడు రోజుల పాటు హోరాహోరీగా తలపడిన జట్లు

ఫైనల్ విజేతగా పోలీస్ జట్టు.. రన్నర్‌గా కలెక్టరేట్ టీమ్

మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా పాల్వంచ ఎస్సై నరేష్

టాస్ వేసి ప్రారంభించిన హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

'వార్త' చరిత్రలో 'క్రికెట్ టోర్నమెంట్' కలికితురాయి : ఏఎస్పీ పంకజ్

వార్త క్రికెట్ టోర్నమెంట్‌కు అనూహ్య స్పందన : ఆర్ఎం రత్నం

# వార్త క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్



**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త :** తెలుగు ప్రజల గుండెచప్పుడు... మారుమూల ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తూ అనునిత్యం ప్రజల కోసం, న్యాయం కోసం పోరాటం చేస్తూ... తన అక్షరాలతో లబ్ధిదారులకు న్యాయం చేస్తున్న 'వార్త' దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ నెల 10వ తేదీన శుక్రవారం ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజుల పాటు హోరాహోరీగా జరిగింది. చివరి రోజు ఉదయం సెమీఫైనల్ మ్యాచ్ మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన పోలీస్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. మధ్యాహ్నం ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్‌ను జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. తొలి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను అభినందించారు. క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహిస్తున్న వార్త పత్రిక యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

2లో..



# కేసీఆర్ శకం ముగిసింది

**సత్తుపల్లి, మార్చి 12,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిందనిమాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పడితే అన్ని విధాలుగా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చి దిద్దుతామని చెప్పిన సీఎం నేడు బంగారు తెలంగాణ బదులు రూ. 5 లక్షల కోట్లు అప్పులు తెచ్చి అప్పుల తెలంగాణగా చేశారని దుయ్యబట్టారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్ ఎదురుగా నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొంగులేటి హాజరై ప్రసంగించారు.

2లో..



మాయ మాటలు చెప్పడంలో సీఎం దిట్ట

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్‌ను ఇంటికి పంపడం ఖాయం

నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి



2లో...

ప్రథమ సంవత్సరం విద్యార్థులు 17,890

ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,967

పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు

నిముషం ఆలస్యమైనా నోఎంట్రీ

# విద్యార్థులకు.. పరీక్ష కాలం

ఈనెల 15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

జిల్లాలో 63 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 12 ప్రభాతవార్త:** విద్యార్థులకు అసలైన పరీక్ష రానే వచ్చింది. ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ భవితవ్యాన్ని పరిక్షించుకునేం దుకు రాత్రింబవళ్ళు కష్టించి చదివిన చదువుకు ఫలితం దక్కే గడియ ఈనెల 15 నుంచి ఆరంభం కానుంది. తెలంగాణ ప్రభుత్వం పరీక్షల నిర్వాహణను ప్రతిష్టాత్మంకంగా తీసుకుంది. అందుకు అనుగుణంగా ఇంటర్మీడియట్ బోర్డు పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లావ్యాప్తంగా 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

జిల్లావ్యాప్తంగా మొదటి సంవత్సరం పరీక్షకు హాజరయ్యేందుకు 17,890 మంది విద్యార్థులు హాజరవుతుండగా, ద్వితీయ సంవత్సరం పరీక్ష రాసేందుకు 17,967 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా

# వార్త క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

మూడవ రోజు సెకండ్ సెమీ ఫైనల్ ఫస్ట్ సెషన్ మీడియా టీం వర్సెస్ పోలీస్ టీంలు తలపడ్డాయి. మీడియా టీం టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు. నిర్ణీత 16 ఓవర్లకు గాను పోలీస్ టీం 141 పరుగులు సాధించి ఐదు వికెట్లు నష్టపోయింది. అనంతరం మీడియా జట్టుకు 142 విజయ లక్ష్యాన్ని పోలీస్ వారు ఉంచగా బ్యాటింగ్ దిగిన మీడియా జట్టు 16 ఓవర్ ముగించుకొని 108 పరుగులు సాధించి ఎనిమిది వికెట్లు నష్టపోయి ఓటమిని చవిచూసింది. పోలీస్ జట్టు, మీడియా జట్టుపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశం చింది. మధ్యాహ్నం ఫైనల్ పోలీస్ వర్సెస్ రెవెన్యూ టీంలు తలపడగా ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత 16 ఓవర్లు ముగిసే సమయానికి 133 పరుగులు సాధించి ఆరు వికెట్లు నష్టపోగా అనంతరం సెకండ్ బ్యాటింగ్ బరిలో దిగిన రెవెన్యూ జట్టు 133 పరుగులు లక్ష్యాన్ని చేదించలేక నిర్ణీత 16 ఓవర్లకు గాను 113 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఈ 27వ వార్షికోత్సవ మెగా క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను పోలీస్ జట్టు కైవసం చేసుకుంది. రన్నర్ అప్ షీల్డ్‌ను రెవెన్యూ జట్టు కైవసం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్, బెస్ట్ క్యాచ్‌గా ఏఎస్పీ పంకజ్ పరితోష్, బెస్ట్ బ్యాట్‌మెన్‌గా చైతన్యలుప్రశంసలు అందుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన ముగింపు బహుమతి ప్రధానోత్సవంలో ఏఎస్పీ పంకజ్ పరితోష్ మాట్లాడుతూ… ఒక దినపత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇదే తొలిసారి అని, వార్తా పత్రిక చరిత్రలో ఇది ఒక కలికితురాయిగా మిగిలిపో తుందని అన్నారు. ప్రస్తుతం చాలా మంది క్రీడలంటే ఇష్ట పడటం లేదని, అందువల్లనే అనారోగ్యానికి గురవుతు న్నారని అన్నారు. వ్యాయామంతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని అన్నారు. పోలీస్ జట్టు మంచి ప్రతిభ కనపర్చిందని, అదే విధంగా రెవెన్యూ టీమ్ కూడా గట్టి పోటీ ఇచ్చిందని అన్నారు. గెలుపు ఓటము లు సహజం కాదని, స్నేహాభావం, సత్సంబంధాలు మరింత మెరుగుపడాలంటే ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహించాలని చెప్పారు. అనంతరం వార్తా పత్రిక ఆర్ఎం జేవీ రత్నం మాట్లాడుతూ… వార్తా పత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిం దని, ఇందుకు అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ క్రికెట్ పోటీల వల్ల అన్ని శాఖల మధ్య స్నేహాభావం మరింత పెరిగిందని అన్నారు. అసలు ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రపో జల్ చేసి దాన్ని అమలు పర్చి మంచి కార్యాచరణతో విజయవంతంగా పూర్తి చేయించిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో కృషి, పట్టుదల ఉంటేనే మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఇంత సజావుగా, విజయవంతంగా జరుగుతుందని చెప్పారు. వార్తా పత్రిక అంటే కేవలం వార్తలకే పరిమితం కాదని, ఇలాంటి పోటీలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ఆయన పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మూడు రోజుల జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి తమకు తోడ్పాటును అందించిన సీనియర్ పాత్రికేయులు, యూనియన్ నాయకులు, మీడియా మిత్రులు, పాల్గొన్న వివిధ శాఖల టీమ్‌లు, అధికారులకు వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరి రోజు జరిగిన సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను సిటీకేబుల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, సీనియర్ పాత్రికే యులు, రామారావు, మీడియా మిత్రులు మోటమర్రి రామకృష్ణ, లోగాని శ్రీనివాస్, దిశ సతీష్, హరికుమార్, జునుమాల రమేష్, వెలుగు రాజేందర్, డీవీ, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, ఈనాడు కుమార్, ఈశ్వర్, రాగళ్ల ప్రవీణ్ కుమార్, పండుగ రేశ్వంత్, గుణసురేష్, శేఖర్, ప్రతాప్, రమేష్, భాస్కర్, దశరత్, నవీన్, హరి, రమే ష్, ఖలీల్, రాందాస్, ఈశ్వర్, అరుణ్, ప్రశాంత్, రా ము, కునుకు వెంకటేశ్వర్లు, నర్సింహారావు, జంపన్న, సుధాకర్, కిరణ్, వార్తా జిల్లాస్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్, క్రాంతికుమార్, రాము, డేవిడ్ జాన్సన్, శ్రీకాంత్, రాం కిషోర్, ఆనంద్, సంపత్, వాసు, శివ, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ సాధన కోసం మేథావులు, విద్యార్థులు, కవులు 60 ఏళ్లగా పోరాడిన ఫలితమే నేడు తెలంగాణ ఏర్పడిందని తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రతి బిడ్డ ఆనందంగా ఉంటారని కళలు కన్నారని, ఆ కళలు కళలుగానే మిగిలిపోయాయని పొంగులేటి అన్నారు. ఎంత సంపాదించామన్నది కాదు ఎంత కాలం బతికాము అన్నది కాదు ప్రజలకు ఏం చేశామన్నది ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు సారా, మందు అమ్మకాల ద్వారా రూ. 8 వేల కోట్లు ఆధాయం వస్తే తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ ఎనిమిదేళ్లలో రూ. 45 కోట్లు తెలంగాణలో ఆధాయం వచ్చిందని, ఈ సార, మందుల ద్వారా ఆడబిడ్డల ఉసురు సీఎం కేసీఆర్‌కు తగులుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికల ముందు రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తానన్నారని, 36 లక్షల మంది రైతులు రుణ మాఫీకి అర్హులుగా ఉండగా, కేవలం 5 లక్షల మందికే గడిచిన నాలుగేళ్లలో రుణ మాఫీ చేశారని, ఇంకా 31 లక్షల రైతులకు ఇంకా రుణ మాఫీ జరగకుండా ఉన్నారని పొంగులేటి అన్నారు. ఎ న్నికలప్పుడు ప్రజలు గుర్తుకు వచ్చి అమలు కానటువంటి వాగ్దానాలు చేసి మాయ మాటలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అని ఎన్నికలు వ స్తున్నాయంటే ఇప్పుడు ప్రజలు ఆయనకు గుర్తుకు వస్తున్నారని, ఈ సారి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ బిడ్డలు మిమ్ముల్ని ఇంటికి పంపించడానికి సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు ఉజూరాబాద్‌లో ఎన్నికల సమయంలో దళిత బంధు పథకం పెట్టి కోట్ల రూపాయలు ఖర్చు చేసినా అక్కడి ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారని, ఈ పథకాలన్నీ ఎన్నికల కోసమేనని, రెండు సార్లు ప్రజలు సీఎంను చేశారని, ఇక చివరి సారి ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని, పొట్టొన్ని పొడుగోడు కొడితే పొడుగోడిని పైవాడు కొడతాడని కేసీఆర్‌కు పొంగులేటి సురకంటించారు.

**హేమా హేమీలను చూసిన సత్తుపల్లి :**

అధికారం ఎవడబ్బ సొమ్ము కాదని సత్తుపల్లి నియోకవర్గం గతంలో ఎందరో యమాయమీలను చూసిందని, శ్రీనన్న మీటింగ్‌కు వస్తే బెదిరిస్తున్నారని ప్రజలు బుద్ది చెప్పే సమయం సమీపించిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.పొదుకూకితే ఈ ఏగూటి పక్షి ఆ గూటికే చేరుతుందని శ్రీనన్నపై ఉన్న అభిమానం, ఆత్మ గౌరవంతో ఎంతో మంది ఉన్నారని, ఈ బెదిరింపులకు కొందరు ప్రజానాయకులు, ప్రముఖులు ఇల్ల వద్ద ఉండి తమ మీటింగ్‌ను టీవీలలో వీక్షిస్తుంటారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జెండా ఏదైనా, పార్టీ ఏదైనా, గుర్తు ఏదైనా జిల్లాలో శ్రీనన్న తరపున పోటీ చేసే అభ్యర్థిని గెలిపించే విధంగా ప్రజ లు సిద్దంగా ఉన్నారని, శ్రీనన్న ఒంటరి వాడు కాదువేలాదిమంది అండగా ఉన్నారని ఈ సందర్భంగా పొంగులేటి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకురాలు బేబి స్వర్ణ కుమారి, తుళ్లూరు బ్రహ్మయ్య, బొర్ర రాజశేఖర్, రైతు చాయిస్ అకాడమి కిరణ్ తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ఆయన అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుంది

## -సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

## -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం

పినపాక ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యకార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సఫలం చేయడం కోసం ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్‌తో ఇస్తే తెలంగాణ సెంటిమెంట్‌తో ముఖ్యమంత్రి పీఠాన్ని కేసీఆర్ ఆక్రమించాడని మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజల సొమ్ముతో కల్వకుంట్ల కుటుంబం సభ్యులు ఆస్తులు సంపాదించుకున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో కాంగ్రెస్ పాలిన రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు ఉచిత కరెంటు, గిట్టుబాటు ధరలు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్లను, పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ పథకంలో ఉచిత వైద్యం, ప్రమాదాలకు గురైన వ్యక్తులకు తక్షణ సహాయం కోసం 108 వాహన సౌకర్యాలు, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు, ఎంతోకాలంగా పోడు భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పోడు పట్టాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు పారదర్శకంగా అందించి రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే కుంభకోణాలు చేయడం దౌర్భాగ్యం అని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల పట్టం కట్టి బిఆర్ఎస్ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తారని ఆయన అన్నారు. లిక్కర్ కుంభకోణంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి కూతురు దోషిగా ఈడి అధికారులు పేర్కొనే దానిని ఖండిస్తూ అధికార పార్టీ నాయకులు నిరసనలు వ్యక్తం చేయటం విచిత్రంగా ఉందని విమర్శించారు. ఏ తప్పు చేయనప్పుడు ఇంత ఉలిక్కిపాటు ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థినిలు, మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేత ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ ఒక్క బాధిత మహిళ తరుపున బిఆర్ఎస్ నాయకుడు ధర్నా రాస్తారోకోలు చేయలేదని, రాష్ట్రంలో ఒక నియంత కుటుంబ పరిపాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'పరీక్ష' కాలం

(మొదటి పేజీ తరువాయి..)

పోలీస్‌శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

**- పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు :**

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమల్లో ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లాలోని 63 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. పరీక్షా సెంటర్లకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు. పోలీస్ స్టేషన్ నుంచి ఎస్కార్ట్ సహాయంతో ప్రశ్నాపత్రాలను నేరుగా పరీక్షా కేంద్రాలకు పోలీస్ బందోబస్తు నడుమ తరలించనున్నారు. గతం కంటే భిన్నంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రణాళికాబద్దంగా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఈ పరీక్షలను సజావుగా ముగించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

**- నిముషం ఆలస్యమైనా నో ఎంట్రీ :**

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు సారథ్యంలో వివిధ శాఖలకు చెందిన అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు గంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఉదయం 8.30 నిముషముల నుంచి విద్యార్థులను పరీక్షా హాల్లోకి అర్థగంట పాటు అనుమతిస్తారు. 9 గంటల అనంతరం నిముషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా హాల్లోకి అనుమతించరు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పథకం ప్రకారం ముందస్తుగానే రవాణా సదుపాయాలను కల్పించుకొని గంట ముందే పరీక్షా కేంద్రాల వద్ద ఉండే విధంగా చూసుకోవాలి. ఇతరులపై నమ్మకంతో ఉండి పరీక్షకు ఆలస్యంగా హాజరైతే భవిష్యత్తు చేతులారా నాశనం చేసుకోవాల్సి ఉంటుంది. ఖమ్మం నగరంలో ట్రాఫిక్ తీవ్రంగా ఉండడంతో ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రం ఎక్కడ ఉంది, ఆ సెంటర్‌కు చేరుకోవడానికి సమయం ఎంత పడుతుంది, ఏ రూట్‌లో వస్తే ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుంది అనే మార్గాలను అన్వేషించి వాటికి అనుగుణంగా రవాణా ఏర్పాట్లు చేసుకోవడం ఉత్తమం. కుటుంబ సభ్యులే బాధ్యతగా ఉంటే మంచిది. అంతేకాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అదనంగా అందుబాటులో ఉంచుకోవడం మేలు. ఖమ్మం బస్టాండ్ నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్ళేందుకు ఆర్టీసీ కూడా బస్సులను ఏర్పాటు చేసింది. సుదూర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి పరీక్ష రాసే విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏరోజు ఎక్కడ ధర్నా జరుగుతుందో తెలియదు, ఎవరు ఆందోళనలు చేస్తారో, ఎవరు ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగజేస్తారో తెలియదు కాబట్టి వీటిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా మేల్కొవడం మంచిది.

**- హాల్ టిక్కెట్లపై ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదు :**

ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఇంటర్నెట్ సహాయంతో నేరుగా తమ హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆయా హాల్ టిక్కెట్లపై కళాశాల ప్రిన్సిపాల్ సతకం లేకున్నా కూడా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్ష ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసే యజమాన్యాలకు తలొగ్గాల్సిన అవసరం లేకుండా నేరుగా హాల్ టిక్కెట్ల సహాయంతో పరీక్షా హాల్లోకి వెళ్ళేందుకు ఈ సదుపాయాన్ని కల్పించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి కె. రవిబాబు తెలిపారు.

**- పకడ్బందీ ఏర్పాట్లు :**

ఈ దఫా ఇంటర్ పరీక్షలు ఒక సవాలుగా మారాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. డి.ఐ..ఈ.వో.కె. రవిబాబు సారథ్యంలో ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. వీటికి 3 ఫ్లయ్యింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేశారు. వీటిల్లో ఒకరు లెక్చరర్, మరొకరు రెవెన్యూ, మరొకరు పోలీస్ అధికారులను నియమించారు. సిట్టింగ్ స్క్వాడ్‌లో 10 టీములను నియమించారు. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీసుకు పాల్పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా సెంటర్లలో త్రాగునీరు, ఇతర సదుపాయాలు, హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు సజావుగా ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లైతే మంచి ఫలితాలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాసి ఉన్నత స్థాయి ఫలితాలు సాధించాలని కోరుకుందాం.

# తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి



ఖమ్మం -ప్రభాతవార్త

తెలంగాణా ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని ఆసంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో జరిగే సంఘం రాష్ట్రస్థాయి సమావేశానికి జిల్లాల నుంచి డాక్టర్ కె.వి నాయకత్వంలో పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌వెళ్ళారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణా రాష్టం కోసం వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసినపోరాటాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టిఆర్ఎస్ పార్టీల్లో ఉన్న నాయకులు ఉద్యమంలో పాల్గొన్నారు. పోరాటంలో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొంతమంది ఆస్తులను కూడా అమ్ముకున్నారని, ఇదంతా రాష్ట ఏర్పాటు కోసం చేశారన్నారు. రాష్టం ఏర్పాటు అయితే తమ జీవితాలు బాగుపడతాయని ఆశిస్తే అందుకు విరుద్ధంగా పరిస్థితి తయారు అయిందన్నారు. ఝార్ఖండ్ లాంటి రాష్టంలో అక్కడ రాష్టం కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం అనేక రకాలుగా ఆదుకుంటుందన్నారు. అదే విధంగా కెసిఆర్, కెటిఆర్‌లు ఇక్కడ ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణా ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి వంద కోట్ల రూపాయలు కేటాయించి ఉద్యమకారులను ఆదుకోవాలని గత 8 ఏండ్లగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఏ మాత్రం సానుకూల వైఖరి వెల్లడి కాలేదన్నారు. దీంతో ఉద్యమకారులు మరోసారి తమ కోసం ఉద్యమరూపకల్పనకు నడుము బిగిస్తున్నారని, ఆక్రమంలోనఆదివారం హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి రాష్టంలోని 33 జిల్లాల నుంచి పెద్దసంఖ్య హాజరవుతున్నారన్నారు. ప్రభుత్వం వివిధ వర్గాలకు అనేక పథకాలు రూపకల్పన చేసిందని, ఇప్పటికైనా కెటిఆర్, కెసిఆర్ ఇతర నాయకులు ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు దిశ చర్యలు చేపట్టాలన్నారు. ఝార్ఖండ్ రాష్టంలో ప్రతి ఉద్యమకారుడిన్ని ఆదుకుంటున్న విధంగా ఇక్కడ కూడా ఆదుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమకారుల పోరాటాలు వివిధరూపాల్లో ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగుల్‌మీరా, అశోక్‌సింగ్, కోడిరెక్కల ప్రభాకర్, ఆసిఫ్‌ఖాన్, బురాన్, మహమ్మద్ రఫీఖాన్, గాజుల రవిచంద్రచౌహాన్, గొట్టపర్తి శ్రీను, మహబూబిఅలీఖాన్, నేలపల్లి వెంకటేశ్వరరావు, మస్తాన్, రాఘవాచారి, కల్యాణపు నాగయ్య, కన్నయ్య, తదితరులుపాల్గొన్నారు.

# కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత

## వరుస దాడులలో బయలు పడుతున్న గంజాయి రవాణా



మధిర, మార్చి 12, ప్రభాతవార్త :

భువనేశ్వర్ నుండి ముంబైకి మధిర మీదుగా వెలుతున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం ఎక్సైజ్ పోలీసులు సుమారు 36కేజీల ఎండు గంజాయి స్వాదీనం చేసుకున్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ జిఆర్‌పి పోలీసులు మధిర ఎక్సైజ్ సీఐ కె నాగేశ్వరారవు ఆధ్వర్యంలో రైలు బోగిలలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అక్రమంగా రవాణా చేస్తున్న డబ్బాలలో ఫ్యాకెట్లుగా చేసిన ఎండు గంజాయి పొట్లాలను రైల్వే స్టేషన్ దాటిన తర్వాత బ్లాక్‌పై పడవేయడం జరిగినట్లు సీఐ తెలిపారు. సదరు గంజాయి రవాణా చేస్తున్న ఇరువురు నింధణితులు పరారైనట్లు ఆయన తెలిపారు. కాగా గంజాయి అక్రమ రవాణాకు కోణార్స్ ఎక్స్‌ప్రెస్ రైల్ కేంద్రంగా మారింది. ఖమ్మం జిల్లా ఎక్స్‌ప్రెస్ టాస్క్‌ఫోర్స్ జి ఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తున్న దాడులలో శనివారం 16కిలోల గంజాయిని పట్టుకోగా.... ఆదివారం ఇదే రైల్‌లో మరో 6త4కిలోల గంజాయిని స్వాదీనం చేసుకోవడం గమనార్హం. భువేనేశ్వరి నుండి ముంబైకి వెళ్ళే ఈ రైలు ఒరిస్సా నుండి వైజాగ్ మీదుగా ప్రయాణించడం ద్వారా ఆ ప్రాంతాలకు చెందిన స్మగ్లర్లు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ను కేంద్రంగా చేసుకుని గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం. గతంలో కొద్ది నెలల క్రితం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో గంజాయి అక్రమ రవాణాపై ప్రభుత్వాలు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టడం తెలిసిందే. కాగా ఇటీవల పోలీసులు (రైల్వేశాఖ) ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీలను నామమాత్రంగా చేస్తుండడంతో అక్రమ రవాణా దారులకు గంజాయి రవాణా సులువుగా మారింది. ఇదిలా ఉండగా జిల్లాలో అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు, గంజాయి పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు ముమ్మరం చేసిననట్లు దర్యాప్తు సిఐ కె నాగేశ్వరారవు తెలిపారు. ఈ సోదాలలో ఎస్టీ చంద్రశేఖర్, ఐ అచ్చారావు, జి జాలు, ఎస్‌కె రజాలీ, వలరాజు, లాజరు, గోపయ్య, ముస్తాఫా, జీఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల కానుకగా కళ్యాణ లక్ష్మీ

## లబ్దిదారులకు రూ.1 కోటి రూపాయల చెక్కులు పంపిణీ

సత్తుపల్లి,మార్చి 12, ప్రభాతవార్త:

పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరంలా ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఆదివారం మాధురి పంక్షన్‌హాలులో ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు వీరయ్య అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో సిఎం సహాయ నిధి పథకం కింద 164 మంది లబ్దిదారులకు రూ. 87 లక్షల 38 వేలు మరియు కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ. 32 మందికి రూ. 32 లక్షల3వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సొతం ఖర్చులతో ఆడ పిల్లలకు బహుమతిగా అందజేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు 10132 మందికి రూ. 91 కోట్లు, సీఎం రిలీఫ్ పథకం కింద 2019 నుంఇ 2023 జనవరి వరకు రూ. 3977 లబ్దిదారులకు రూ. 22 కోట్లు అందజేశామన్నారు. ఈ పథకాలు ఎంపిక చేయడంతో రాజకీయాలకు అతీయుతంగా అన్ని వర్గాల లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేస్తుంటే కొంత మంది స్వార్ధ రాజకీయాలతో ప్రభుత్వాన్ని విమర్శలను తిప్పికొట్టాలని లబ్దిదారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్‌లు ఎస్.హరికృష్ణారెడ్డి, వనవ రా వాసు, ఎంపిపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, ఎస్‌కె. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, ప్రవీణ్, ఎం. పద్మావతి, జ్యోతి నిర్మల, సర్పంచ్‌లు తమ్ముూరు,ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, కంచర్ల రమాదేవి, ఒగ్గు విజయలక్ష్మి, ఎంపీటీసీలు మరియు జెడ్పిటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో కాంగ్రెస్ నాయకురాలు సుజాత మృతి



బోనకల్, మార్చి 12, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాయినూతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ సతీమని మైనేని సుజాత ఆదివారం గుండెపోటుతో మరణించగా ఆమె పార్తీవదేహాన్ని పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, కోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావులు సందర్శించి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారితో పాటు సభ్యులు షేక్ జమాలుద్దీన్, ఇతర నాయకులు పాల్గొని నివాళులర్పించారు. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ విజయకుమారి మృతి



చింతకాని, మార్చి 12, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన గంటల విజయకుమారి (42) ఆదివాంర మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.... విజయకుమారి అనంతసాగర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తుందని, ఆమె గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుందని ఈ క్రమంలో ఆదివారం ఆమె పరిరస్దితి విషమించటంతో చనిపోవడం జరిగిందిన వారు తెలిపారు. గత 8సంవ్తసరాల క్రితం ఆమె భర్త గంటల రమేష్ మృతి చెందిన సంగతి తెలిసిందే. కుటుంబ బాద్యతను మోసి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో గ్రామస్తులు కన్నీరు పర్వతమైయ్యారు. మృతురాలికి ముగ్గురు కుమారులు కలరు.

## ముచ్చర్లలో ఘనంగా హాస్టల్ డే

కామేపల్లి, ప్రభాతవార్త:



ముచ్చర్ల షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహంలో హాస్టల్ డే కార్యక్రమంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ఎఎస్‌డబ్లుఓ పి.లక్ష్మీనారాయణ, సర్పంచ్ జె.లూసి,వసతిలో సంక్షేమ అధికారి జే.వేణు పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని మంచి పౌరులుగా సమాజంలో స్దిరపడానలి కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో మంచినీటి బోరు, మోటర్‌కు రిపేర్ పనులు ఆదివారం నిర్వహించారు.అనంతరం ఎస్సీ హాస్టల్ అన్యువల్ డే సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, హాస్టల్ వార్డెన్ జె.వేణు తదితరులు పాల్గొన్నారు.




## ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

మణుగూరు క్రైమ్,మార్చి 12 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని రామానుజవరం గ్రామంలో ఆదివారం ఐటిఐ చదువుతున్న విద్యార్థి సాయి(18)చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మణుగూరు పోలీసులు ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం..రామానుజవరం గ్రామ పంచాయితీ అయోధ్యనగర్‌కు చెందిన వాసం శెట్టి శ్రీనివాసరావు కుమారుడు సాయి తల్లిదండ్రులు సరిగ్గా చదువుకోవడం లేదంటూ మందలించడంతో మనస్థాపం చెంది ఇంటి పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి,మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై.పురుషోత్తం తెలిపారు.

## వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12:



మణుగూరు మండలం తొగ్గూడెం గ్రామంలోని నక్కా పాపయ్య, వెంకటమ్మ అనే వృద్ధులకు ఉయ్ ఫర్ యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర వస్తువులు అందజేశారు. ట్రస్ట్ నిర్వహకులు ప్రవీన్, తరుణ్‌రెడ్డి, శంకర్, భోగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ గంటా రాధకు సేవా రత్న అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12:

పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంటా రాధ చేస్తున్న అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఆమెకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నందు బహుజన సాహితీ అకాడమీ వారు జాతీయ సేవా రత్న అవార్డు అందజేశారు. బహుజన రైటర్స్ ఆరవ సౌత్ ఇండియన్ కాన్ఫిరెన్స్ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు ఆమె తెలిపారు.




# స్వచ్ఛోత్సవం-2023కు ధరఖాస్తులు ఆహ్వానం

-మున్సిపల్ కమిషనర్

మురళీకృష్ణ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12:

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని జాతీయ స్థాయిలో నిర్వహించనున్న స్వచ్ఛోత్సవం-2023లో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొనుటకు మణుగూరు పట్టణంలోని అన్ని రంగాల మహిళల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పబ్లిక్, కమ్యూనిటీ టాయలెట్, సెప్టిక్ ట్యాక్ సేవలు, మున్సిపల్ వేస్ట్ సేకరణ, రవాణ, సాలిడ్ వేస్ట్ నిర్వహణ, వేస్ట్ టూ వెల్త్ ఉత్పత్తులు, ఐఈసీ అండ్ ట్రైనింగ్, సాంకేతికం అండ్ ఆవిష్కరణ, ఇతరములు (మహిళ ఎంటర్‌పెనీయర్, స్టార్టప్ ఎస్‌హెచ్‌జీ (గ్రూప్‌లు, ఎంజీవోస్) కార్యక్రమాల్లో పట్టణ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఐదుగురు మహిళలకు రాష్ట్ర స్థాయి



అవార్డులకు ఎంపిక చేయబడుతుదన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 15 నుండి మార్చి 5 వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు సంబంధిత అధికారికి వివరాలతో కూడిన ధరఖాస్తు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# మణుగూరులో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పథపంచలన్ ర్యాలీ

మణుగూరు రూరల్,మార్చి 12 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్.ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో (మార్చ్) పథపంచలన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు యూనిఫారాలు ధరించి మణుగూరు స్నేహా గార్గెన్ నుండి పూలమార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్,సమితి సింగారం పరిధిలోని అరుణోదయ విద్యాలయం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరామ శాస్త్రి,పిల్లి రాజేశ్వర్‌రావు,లయన్స్ దండా రాధాకృష్ణలు పాల్గొని మాట్లాడారు.. హిందుత్వాన్ని కొందరు మతతత్వంగా వక్రీకరించటం సరికాదన్నారు. హిందూ అంటే మతం కాదని అది జీవన విదానమన్నారు.



భారతావని సమగ్రత,వికాసం కోసం ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. దేశంలోని ప్రతీ పౌరుడు కులమతాలకు తావివ్వకుండా భారతీయుడిగా గర్వించాలన్నారు. సిఐ. ముత్యం రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగం పల్లి రమేష్,భీరం రమేష్, రవేంద్రనాధ్,రవేంధర్,మణుగూరు మార్చంట్ అసోసియేషన్ సభ్యులు,మార్వాడీలు పాల్గొన్నారు.

## వైద్యఖర్చులకు ముస్లింమైనారిటీ సంక్షేమసమితి ఆర్థికసాయం

అశ్వాపురం,మార్చి 12,ప్రభాతవార్త.



మండలపరిధిలోని జగ్గారం పంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతున్న దొరపల్లి రాములు కుమారుడు ప్రభాకర్ వైద్యఖర్చులకు ఆదివారం ముస్లిం మైనారిటీ సంక్షేమసమితి నాయకులు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.నగదు అందజేసినవారిలో ముస్లిం మైనారిటీ సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ, జాయింట్ సెక్రటరీ అఫ్రోజ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ అజీజ్, ట్రెజరర్ నాగుల్ పాషా,జగ్గారం గ్రామస్తులు సహదేవ్ పాల్గొన్నారు.

## సర్వే మజ్దూర్ పోస్టులకు పరీక్షల నిర్వహణ

భూపాలపల్లి, మార్చి12, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న సర్వే మజ్దూర్ పోస్టులకు ఆదివారం వ్రాత పరీక్షను నిర్వహించారు. పట్టణంలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో భూపాలపల్లి ఏరియాలో 8 సర్వే మజ్దూర్ (అండర్ గ్రౌండ్) పోస్టులు ఖాళీగా ఉండగా 186 మంది ధరఖాస్తు చేసుకోగా 131 మంది వ్రాత పరీక్షకు హాజరైనట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై లాటరీ ద్వారా ప్రశ్నా పత్రంను ఎంపిక చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎంపిక కమిటీ చైర్మన్ బండి వెంకటయ్య, అజ్మీర తుకారాం, సిహెచ్‌రాజగోపాల్ పర్యవేక్షించగా పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎంవిటిసి మేనేజర్ రామన్ వి పాటక్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జి ఎస్ రవీందర్ ఆయా గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.




# అమెర్దా గ్రామంలో పర్యటించిన వైద్యబృందం

అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.

మండలపరిధిలోని అమెర్దా పంచాయతీలో శనివారం డెంగ్యూతో విద్యార్థి మృతి చెందిన నేపథ్యంలో ఆదివారం ఎన్‌సిడిపీఓ మణికంఠరెడ్డి ఆధ్వర్యంలోని వైద్యబృందం గ్రామంలోని ప్రతి ఇంటిని తిరుగుతూ జ్వర సర్వే నిర్వహించారు.జ్వర లక్షణాలు వున్న 12మంది రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో దోమల లార్వా ఆపరేషన్,ప్రతి ఇంట్లో పైరత్రమ్ మందు



చలి ్లంచారు.ఎంపీడీఓ కార్యాలయంకు వెళ్ళే క్రాస్‌రోడ్డులో వున్న ఓ గ్రామీణ వైద్యుడి హాస్పిటల్‌లో జ్వరపీడితులను 4,5రోజులు తన హాస్పిటల్‌లో వుంచుకొని చికిత్స నిర్వహిస్తున్నట్లు,షెడ్యూల్డ్ హెచ్ డ్రగ్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించి హాస్పిటల్‌ను సీజ్‌చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి సంకీర్తన,సబ్‌యూనిట్ ఆఫీసర్ సీహెచ్.ఓ కాంతమ్మ,ఎంటీఎస్ అరుణ్‌బాబు,హెచ్‌ఏలు కిరణ్,రాజేష్,మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మార్గదర్శినిలో ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ

### -హాజరైన మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పాఠశాలలో పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్, పాఠశాల డైరెక్టర్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏ మాత్రం క్రమశిక్షణను కోల్పోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల ఆలోచిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులుగా ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ప్రకారం సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల జిమ్మిక్కుల్లో జీవితాలను ఆగం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిపై ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విషయాలు ఇటీవల జరుగుతున్న సంఘటనల వల్ల వెల్లువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో కంటే నేడు తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే ఎక్కువ అవసరం అన్నారు. ప్రతి విద్యార్థి చేతిలో సెల్‌ఫోన్ ఆ విషయం తెలిసిన తల్లిదండ్రులు సైతం ఏమాత్రం పట్టించుకోకుండా చూసిచూడనట్లుగా వ్యవహరించడం వల్ల విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించడం లేదన్నారు. ముఖ్యంగా పది విద్యార్థులు ఇప్పటికైనా శ్రద్ధవహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేనివి ; ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



(కోదాడ రూరల్, మార్చి 12 ప్రభాతవార్త) గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో గ్రామీణ వైద్యుల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఎంతో మంది ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. ప్రాణాలు కాపాడడానికి ప్రథమ చికిత్స ముఖ్యమని గ్రామీణ వైద్యులు పేదలకు గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉండి వారి ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగుపరుస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సంక్షేమ పథకాలు కల్పిస్తున్న సీఎం కెసిఆర్ వెంట గ్రామీణ వైద్యులు నడవాలన్నారు. గ్రామీణ వైద్యులకు తాను అండగా ఉంటానన్నారు. గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమావేశ అధ్యక్షులు భూతం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు భుజంగరావు, కార్యదర్శి వెంకన్నగౌడ్, నాయకులు నాగరాజు, కాసాని సత్యం, అంజిరెడ్డి, పాలడుగు నాగరాజు, ఖాజా, సౌరి, శ్రీకాంత్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి



నడిగూడెం, మార్చి 12 ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్, మండల కన్వీనర్ గుండు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కాగితరామచంద్రాపురంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ధనిక రాష్ట్రంగా మారడానికి తెలుగుదేశం పార్టీనే కారణమన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చింది టిడిపి అన్నారు. విద్యా సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేందుకు విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కనీ ్వనర్ గురవయ్య, వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, శ్రీమన్నారాయణ, వివేక్, చక్రాల పిచ్చయ్య, ప్రసాద్, రఫీ, జహీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అనంతగిరి, మార్చి 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుమారు 42 సంవత్సరాల తరవాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు కొండపల్లి మురళీధర్‌రావు, బుచ్చిరెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి, జీఎస్ ప్రసాద్, షేక్ జాని మియాలను ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, వీరయ్య., సుగుణ, పద్మజ, కక్కిరేని రాముడు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు, అనంతారపు వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



బోనకల్, మార్చి 12, ప్రభాతవార్త : గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆదివారం ఉదయం కలకోట గ్రామ పంచాయితీలో సర్పంచ్ యంగల దయామని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... గ్రామంలోని ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపును ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డా॥ సుధా మాట్లాడుతూ... నిరక్షరాస్యులైన మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్ మీద అవగాహన లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు,. ఈ వైద్య శిబిరంలో డా॥ బృందం బీపీ, షుగర్, బెస్ట్ క్యాన్సర్ , బెస్ట్ రాండమ్, బ్లడ్ షుగర్, అవసరం ఉన్న వారికి ఉచిత స్కానింగ్, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఎర్నెస్ట్ పాల్ సారథ్యంలో పైడిపల్లి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ యంగల దయామని, డా॥ సుదా, డా॥7 శ్రీకాంత్, కోఆర్డినేటర్ ఎన్నెస్ట్ పాల్, సాంకేతిక సిబ్బంది, విక్టర్‌పాల్, జయపాల్, అసోసియేట్ ప్రొపెసర్ అమరయ్య, కోటి, రత్నాకర్, మోహన్‌రావు, చావా శేషగిరిరావు, రామకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వార్షికోత్సవ
# ప్రచార రథం ప్రారంభం



కోదాడ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త: ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతనను కలిగి ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో బొడ్రాయి పునఃప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న జరగనున్న 5వ వార్షికోత్సవ ప్రచార రథానికి వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. బొడ్రాయి ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలతో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం కావడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, మేదర లలిత, మైసా రమేష్, చందు నాగేశ్వరరావు, వేముల రాముడు, చింతల లింగయ్య, వట్టివేళ్ల రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, తన్నీరు వెంకయ్య, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.




# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్

*జూలూరుపాడు, మార్చి 12 - ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీలో జంక్షన్ నుంచి రాజారావుపేట వెళ్లేసీసీ రోడ్డును వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ గారి కృషితో 1.40 లక్షలు రోడ్డుని శిలాఫలకాన్ని శంకుస్థాపన చేశారు. మాచినేనిపేట తండాలో సీసీ రోడ్డు ఎమ్మెల్యే కృషితో కోటి రూపాయల రోడ్డుని శిలాఫలకాన్ని శంకుస్థాపన చేశారు. రోడ్లు మొత్తం రెండు కోట్ల నలభై లక్షలు, సీఎంఆర్ఎఫ్ చెకునకలను జూలూరుపాడు మండలానికి మొత్తం 16



చెకునకలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గౌరవ సర్పంచ్‌లు, ఎంపీటీసలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు అడితికి తప్పిన పెను ప్రమాదం

*ఇల్లెందు రూరల్, మార్చి 12 - ప్రభాతవార్త:*



ఇల్లెందు అటవీ శాఖ అడితికి పెను ప్రమాదమే తప్పింది. కొంతమంది ఆకతాయిలు వికృతి చేష్టలకు లక్షల్లో విలువ చేసి దుంగలు అగ్నికి ఆహుతైపోయేవి. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అడిగి చుట్టూ పక్కల మంటలు ఒకేసారి ఎగిసిపడ్డాయి. అప్పటికప్పుడే అప్రమతనతమైన ఫారెస్టు అధికారి కారం వెంకటేశ్వర్లు బేస్ క్యాంప్ బృందంతో అడిగి చుట్టూ బ్లోయర్‌తో మంటలు దగ్గరికి చేరకుండా చేశారు. దీంతో మంటలు అడితి సమీపిస్తాయని భయంతో వెంటే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. చుట్టుపక్కల ట్యాంకర్లతో నీళ్లను కొట్టడం జరిగింది. లక్షల ఖరీదు చేసే విలువైన దుంగలు కొన్ని రోజుల కిందట పట్టుబడ్డాయి. ఇసుక ట్రాక్టర్ అగ్నికి ఆహుతైపోయాయి. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఆడతి అగ్నికి ఆహుతి అయ్యేదని, అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులు కోరుతున్నారు.

## సుజాతనగర్ చేరుకున్న మాదిగల సంగ్రామ యాత్ర

*సుజాతనగర్, మార్చి 12 - ప్రభాతవార్త:*



సుజాతనగర్ మండల కేంద్రానికి మాదిగల సంగ్రామ యాత్ర ఆదివారం చేరుకుంది. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఈ పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా మండల మాదిగ ఐక్యవేదిక నాయకులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. దీన్ దయాల్ పండిత్ సిద్ధాంతాన్ని బీజేపీ ప్రభుత్వం మర్చిపోయిందని ఎంఆర్‌పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ విమర్శించారు. సుజాతనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసిన అనంతరం యాత్రను ఉద్దేశించి బిక్షపతి మాట్లాడారు. హిందువులకు ఆరాధ్యదైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి భద్రాద్రి శ్రీరాముడు సాక్షిగా వర్గీకరణపై మాట ఇచ్చి తప్పిన బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, రాజా, పెరియార్, కృష్ణ, కొప్పుల తిరుపతి, కాంతారావు, పుల్లూరి కుమార్, కూరపాటి సునీల్ మాదిగ, కనకం రవి, క్రాంతి, నరసింహారావు, లత, మిర్యాల రమాదేవి, తెల్లం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## మండల కమిటీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

*జూలూరుపాడు, మార్చి 12 - ప్రభాతవార్త:*

గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను స్థానిక జూలూరుపాడు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇలాంటి సంస్కారహీనుడైన బండి సంజయ్ ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండటం సిగ్గుచేటని అన్నారు. అతన్ని వెంటనే పదవి నుంచి తొలగించాలని, లేనిచో ఇటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రజాక్‌ను పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

*కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పగాయాలతో బయటపడిన టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్‌ను ప్రజా ప్రతినిధులు పరామర్శించారు. ఆదివారం రుద్రంపూర్, గౌతంపూర్, దన్బాద్ ఏరియాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రుద్రంపూర్ చర్చి పాస్టర్లు సుందర్‌రావు, రత్నరాజు, జయరాజ్, జే.రాజు, అజారయ్య, సైమన్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్, సర్పంచ్‌లు గుమ్మడి సాగర్, పొడియం సుజాత, ఉప సర్పంచ్ స్రవంతి, రరవీందర్, రాజు, క్రాంతి, టీబీజీకేఎస్ నాయకులు ఉన్నారు.

## ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

*టేకుమట్ల, మార్చి 12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆకినపల్లి గ్రామానికి చెందిన ఓ దళిత మహిళను కులం పేరుతో దూషించినందుకు టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మొగుళ్ళపల్లి మండల ఆకినపెల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రేమ వ్యవహారం పై టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన అయిదుగురు వ్యక్తులు కులం పేరుతో దూషించినందుకుగానే అట్టి మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ1 బొల్లు రమణారెడ్డి, ఏ2 బొల్లు విజయ, ఏ3 వసంత ఏ4 నాగరాజు, ఏ5 మాధవరెడ్డిల పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇట్టి విషయమై పోలీసులు సంక్షిప్త సమాచారాన్ని తెలియజేయడానికి నిరాకరించారు. ఇటి కేసు శనివారం నమోదు కాగా ఆదివారం భూపాలపల్లి డిఎస్పీ రాములు ఎఫ్ఐఆర్ నమోదైన వ్యక్తుల ఇంటికి వచ్చి దర్యాప్తు నిర్వచించి, ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు తర్వలో వెల్లడిస్తామని డీఎస్పీ రాములు తెలిపారు.



## కిడ్నీ బాధితునికి ఆర్థిక చేయూత

*కాటారం, మార్చి 12, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజేందర్ గత కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా ఆదివారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈమేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, చీర్ల బాపురెడ్డి, అజ్మీర వేణు నాయక్, అజ్మీర దేవా నాయక్, గ్రామ మహజళ అధ్యక్షురాలు మంతెన భవాని సతీష్, తాటి రాజ్ కుమార్, పాగే రజాకర్, పాగే సమ్మయ్య, పాగే మల్లయ్య, బొల్లి రాములు తదితరులు ఉన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు విద్యార్థుల ఎంపిక

*మొగుళ్లపల్లి, మార్చి 12, ప్రభాతవార్త*

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రాయరాకుల వినయ్, పొడిశెట్టి అభిరామ్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నరసింహ స్వామి తెలిపారు. ఇది సంవత్సరంనకు రూ.12వేల చొప్పున ఇంటర్ విద్య పూర్తయ్యే వరకు అనగా నాలుగు సంవత్సరాలు ఈస్కాలర్ షిప్‌ను అందజేస్తారని తెలిపారు. ఈయొక్క స్కాలర్ షిప్ ఉన్నత చదువులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షలో విజయం సాధించడానికి కృషి చేసిన గైడ్ ఉపాధ్యాయులు బి.వీరయ్య, ఉమారాణిలతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## సర్వే మజ్దూర్ పోస్టులకు పరీక్షల నిర్వహణ

*భూపాలపల్లి, మార్చి12, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న సర్వే మజ్దూర్ పోస్టులకు ఆదివారం వ్రాత పరీక్షను నిర్వహించారు. పట్టణంలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో భూపాలపల్లి ఏరియాలో 8 సర్వే మజ్దూర్ (అండర్ గ్రౌండ్) పోస్టులు ఖాళీగా ఉండగా 186 మంది ధరఖాస్తు చేసుకోగా 131 మంది వ్రాత పరీక్షకు హాజరైనట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై లాటరీ ద్వారా ప్రశ్నా పత్రంను ఎంపిక చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎంపిక కమిటీ చైర్మన్ బండి వెంకటయ్య, అజ్మీర తుకారాం, సిహెచ్‌రాజగోపాల్ పర్యవేక్షించగా పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎంవిటిసి మేనేజర్ రామన్ వి పాటక్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జి ఎస్ రవీందర్ ఆయా గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వనమా





*లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:*
సర్వీస్ రోడ్డు పనులు చేయకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. బ్రిడ్జి పక్కన సర్వీస్ రోడ్డు ఇవ్వకుండా పనులు ప్రారంభించడంతో ఆయన నేషనల్ హైవే డీఈ శైలజను పిలిచి మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే నేను ఊరుకోనని అన్నారు. సీసీ రోడ్డు వేసిన తరువాతనే బ్రిడ్జి పనులు చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే చెప్పిన విధంగాచే సాయినగర్ నుంచి శ్రీనగర్, ఇందిరానగర్‌లకు వెళ్లే దారి సీసీ రోడ్డు వేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారుచెలకలో ఉచిత వైద్య శిబిరం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:*
కేవీ శేషమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డాక్టర్ మారుతిబాబు ఆధ్వర్యంలో మండలంలోని బంగారుచెలక గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతబాబు మాట్లాడుతూ... తమ తల్లి పేరుతో ఉచిత వైదనయం అందించాలని, తను చదువుకున్న ప్రాంతాన్ని ఎంచుకున్నానని అన్నారు. ఉచిత సేవలో ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఆస్పత్రికి సిబ్బంది కిరణ్, సాయి, యువజన నాయకులు పారిపర్తి రాజు, గ్రామస్తులు కంటెం శ్రీను, సాయి, వసంతరావు, శంకర్, మోజెస్, మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లికి బోనాలు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:*



బొడ్రాయి పున:ప్రతిష్టలో భాగంగా చివరి ఘట్టం రేగళ్ల పెద్దతండా గ్రామంలో మూడు తరాల ఆడపడుచులు అందరూ కలిసి ముత్యాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధల నడుమ బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సోనా ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలోని ప్రజలకు, మండల ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద పెరగాలని, గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు.

# 'హలో...శుభోదయం'తో ప్రజలకు జారె పలకరింపు

**-ఇంటింటికి వెళ్లి సమస్యలు**

**తెలుసుకుంటున్న జారె**

*ములకలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :*
ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ హలో శుభోదయం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని ప్రతి వీధి, ప్రతి గ్రామం...ప్రతి ఇల్లూ తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నారు. పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ములకలపల్లిలో ఆయన క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. క్రీడల్లో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. అనంతరం వృద్ధురాలిని పలుకరించి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓ మటన్ దుకాణంలో మటన్ కొట్టి సందడి చేశారు. ప్రజలకు



అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనంతరం ములకలపల్లిలో ఈర్ల నూతన దంపతులను జారె



ఆశీర్వదించారు. పువ్వాళ్ల కృష్ణమూర్తి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఈ హలో శుభోదయం కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, మేకల రాజేష్, శెనగపాటి రవి, మేకల వెంకన్న, బిక్కుమళ్ల సుధకార్, నగిరికంటి కొండలరావు, వంజరపు ఉమేష్, పొన్నూరు హరి, పసుపులేటి సాయి, దుగ్గి సంపత్‌కుమార్, మిరియాల అవినాష్, కొక్కెరగడ్డ సతీష్, రవితేజ, బీబినేని వీర్రాజు, హరీష్, పెద్దసంఖ్యలో యువకులు పాల్గొన్నారు.




## ఓ మహిళా... సాంగ్ టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన షీటీం ఎస్సై

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 12 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కల్యాణ్ సుమిత్ర ఎంటర్‌టైన్‌మెంట్ వారు లిరిక్ రైటర్‌గా రాసి సింగర్‌గా పాడి దర్శకత్వం వహించిన ఓ మహిళా వీడియో సాంగ్ టైటిల్ పోస్టర్‌ను కొత్తగూడెం షీటీం ఎస్సై రమాదేవి విడుదల చేశారు. ఇందులో భాగంగా షీటీం ఎస్సై రమాదేవి పాటను వీక్షించారు. సమాజంలో మహిళ అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా అన్ని రకాలుగా తన పాత్రను పోషిస్తూ వివిధ రంగాల్లో రాణిస్తుందని, మహిళ తనకు అవసరం అనుకున్నప్పుడే పోరాడుతుందని, తాను అన్నింట్లో సమానంగా ఉందని ఈ పాట ద్వారా తెలియజేశారని కల్యాణ్, సుమిత్రలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



## ఐక్యతల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

*కొత్తగూడెం టౌన్, మార్చి 12 - ప్రభాతవార్త:*
మహిళా శిశు, సంక్షేమ విభాగం, ఐక్య తల్లిదండ్రుల సంఘం జిల్లా చైర్మన్ బోగ లక్ష్మీ అధ్యక్షతన వైస్ చైర్మన్ పూనెం పద్మ సారధ్యంలో పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ కొత్తగూడెం 2వ నంబర్ బస్తీ, బూడిదగడ్డలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, షీటీం ఎస్సై రమాదేవి, సేంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రత్నాకర్‌లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల బిక్షపతి, గుమలాపురం సత్యనారాయణ, సీతా విద్యాసాగర్, ఆర్.పద్మావతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు రాములు, ఎల్.శ్రీనివాస్, మెండు రాజమల్లు, పి.వసంత్, ఆర్తీ మక్కడ్, సీహెచ్ రవి, వాసంతి, మాధవీలత, ధనలక్ష్మీ, మంజుల, సరిత, సాయి గౌతమ్, మాలతి, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఆలయ హుండీ లెక్కింపు

*కొత్తగూడెం టౌన్, మార్చి 12 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఆలయ హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈవో సులోచన తెలిపారు. ఎండోమెంట్స్ అధికారి పర్యవేక్షణలో దేవస్థాన ఈవో, ఆలయ రెనోవేషన్ కమిటీ, సేవా సమితి, భక్తుల సమక్షంలో హుండీలను విప్పడం జరుగుతుందని, గత ఏడాది అక్టోబర్ 10వ తేదీ నుంచి ఈ నెల 13వ తేదీ వరకు ఐదు నెలల మూడు రోజులు భక్తులు సమర్పించిన కానుకల హుండీలను విప్పి లెక్కించబడుతుందని చెప్పారు.

# వార్త 27వ వార్షికోత్సవ క్రికెట్ మెగా టోర్నమెంట్ దృశ్య మాలిక





ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు



మంచి ప్రతిభ కనపర్చిన వారికి షీల్డ్ అందజేస్తున్న ఏఎస్పీ



బెస్ట్ క్యాచ్ పట్టిన ఏఎస్పీకి షీల్డ్ అందజేస్తున్న వార్తా ఆర్ఎం, స్టాఫ్ రిపోర్టర్



విన్నర్ టీమ్ కప్‌ను అందుకుంటున్న పోలీస్ జట్టు



విన్నర్ టీమ్ కప్‌ను అందుకుంటున్న పోలీస్ జట్టు



విన్నర్ టీమ్ కప్‌ను అందుకుంటున్న పోలీస్ జట్టు



విన్నర్ టీమ్ కప్‌ను అందుకుంటున్న పోలీస్ జట్టు



రన్నర్ కప్‌ను అందుకుంటున్న కలెక్టరేట్ టీమ్



బ్యాటింగ్ చేస్తున్న ఎస్సైలు



మాట్లాడుతున్న వార్తా ఆర్ఎం జేవీ రత్నం



మాట్లాడుతున్న భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్



మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకుంటున్న పాల్వంచ ఎస్సై నరేష్



విన్నర్ టీమ్ పోలీసుల జట్టుతో హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు



# విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అవసరం

**- టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభలో వక్తలు**

**రెజొనెన్స్ ఇన్ఫోలో ఆడిపాడిన విద్యార్థులు**




ఖమ్మం విద్యావిభాగం, మార్చి 12 ప్రభాతవార్త: స్థానిక వీడీవోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత మోటివేటర్ వెంకట రమణ, రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మోటివేటర్ వెంకట రమణ మాట్లాడుతూ.. గురువు దేశ ప్రతిష్ఠ, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశనుంచి మంచి క్రమశిక్షణ తోడ్పడుతుందని, అటువంటి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన రెజొనెన్స్ పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. శక్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకొని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవించాలని సూచించారు. కె. శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు మొదటి గురువుల తల్లిదండ్రులేనని, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించాలని, తద్వారా విజయానికి చేరువ అవుతామని తెలిపారు. నీలిమ మాట్లాడుతూ.. పాఠశాల జీవితం బంగారం లాంటిదని, ఈ బాల్యం సున్నితం, చాలా విలువైనదని, పాఠశాల దశలో వేసే పునాది జీవితకాలం ఉపయోగపడుతుందని అన్నారు. అ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మొగల్ అన్వర్‌బేగ్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సంకల్ప బలంతోనే తలసేమియాను జయించాడు

**- వైద్యులు నారాయణమూర్తి, సాయి భార్గవ్**

**- బోన్‌మ్యారో చికిత్స చేయించుకుని వచ్చిన చిన్నారికి స్వాగతం పలికిన సంకల్ప సంస్థ**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 12 ప్రభాతవార్త: తలసేమియా వ్యాధిపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే చిన్నారులను వ్యాధి నుండి విముక్తి కల్పించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని వైద్యులు నారాయర్‌మూర్తి, సాయిభార్గవ్‌లు పేర్కొన్నారు. ఏడు సంవత్సరాలుగా తలసేమియాతో బాధపడుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బెంగుళూరులో బోన్‌మ్యారో వైద్య చికిత్స చేయించుకుని విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో ఆదివారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ.. ఎంతో ఖర్చుతో కూడుకుని పెద్ద వైద్య చికిత్సగా పేరున్న బోన్‌మ్యారో చికత్స చేయించుకున్న చిన్నారికి అభినందనలు తెలిపారు. సంకల్ప సంస్థకు ఇదో మైలురాయి అన్నారు. ఈ చికిత్స విజయవంతం అయితే చిన్నారులకు ప్రతి 20 రోజులకు రక్తం ఎక్కించుకున అవసరం లేకుండా పోతుందన్నారు. చికత్స చేయించుకుని నాలుగు నెలల తర్వాత తిరిగి సొంత ప్రాంతానికి వచ్చిన చిన్నారి ఆరోగ్యం పట్ల మరో 10 నెలలు జాగ్రత్తగా ఉండాలని, బయట వ్యక్తులను కలవకుండా ఇంటిలోనే ఉంటూ విశ్రాంతి తీసుకోవాలన్నారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్ మాట్లాడుతూ.. సంస్థ చేస్తున్న సేవలను నమ్మి తమతో నడుస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. 20 లక్షల నుండి 30 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ బోన్‌మ్యారో వైద్యచికిత్సను బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అతి తక్కువ ఖర్చుకు చేయించినట్లు తెలియజేశారు. చిన్నారికి వైదు ఖర్చులు, ఇతర అవసరాలకు తమ సంస్థతో కలిసి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అందించారని, అందరి సహకారంతో తలసేమియా నుండి ఒక చిన్నారిని విముక్తి చేయగలిగామని అన్నారు. చిన్నారికి స్వాగతం పలికిన వారిలో వైద్యులు లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షులు పావని, ఉదయ్ భాస్కర్, అనిత, ఉపేందర్, విఆర్‌విత్‌యూ సంస్థ సభ్యులు బోస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించిన పొంగులేటి

ఖమ్మం, మార్చి 12 ప్రభాతవార్త: ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్‌రోడ్‌లోని మణికంఠ నగర్ కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండా, ఖమ్మం నగరంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్, తల్లాడ మండలంలోని వెంకటగిరి, దమ్మపేట మండలంలోని అంకపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు హాజరై పట్టువస్త్రాలను కానుకగా అందించారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పలు దేవాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా ఎక్సలెంట్ పాఠశాల 20వ వార్షికోత్సవం

అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని ఎక్సలెంట్ పాఠశాల 20వ వార్షికోత్సవం శనివారం ఓం శక్తి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సతీమణి సుధారాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సలెంట్ పాఠశాలలు నిర్వహిస్తున్న అన్ని ప్రాంతాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలువేసే విధంగా విద్యాబోధన అందిస్తున్న పాఠశాలల చైర్మన్ మరియు డైరెక్టర్లు యూసఫ్,



ఖాదర్, గబ్బర్, ఖాన్‌లను అభినందించారు.చైర్మన్ యూసఫ్,డైరెక్టర్లు మాట్లాడుతూ మండలంలో 20సంవత్సరాలుగా పాఠశాలను నిర్వహిస్తున్నామని ,ఇన్ని సంవత్సరాలుగా మా పాఠశాల యాజమాన్యాన్ని ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి, 20యేండ్లుగా నన్ను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

**-చిన్ననల్లబెల్లి టీంపై గెలుపొందిన దబ్బనూతుల టీం**

**-మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న తోట రమేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలో ములకపాడు గ్రామం వద్ద ఆదివాసీ ఉన్నత ఉద్యోగి అయిన కే.వీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పలు గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దబ్బనూతుల వర్సెస్ చిన్నబెల్లి మధ్య కొనసాగగా దబ్బనూతుల టీం గెలుపొందగా ఆ టీంలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 29 బాల్స్‌కు ఆరు ఫోర్లు కొట్టి 41 పరుగులు తీసిన దబ్బనూతుల టీం క్రీడాకారుడు తోట రమేష్‌కు మ్యాన్ ఆ మ్యాచ్ అవార్డును, షీల్డ్‌ను గౌరవరం పీఈటీ కుంజా వెంకటేష్, వెలుగు సీసీ రాము చేతులమీదుగా అందించారు. మరో మ్యాచ్‌లో చింతలవర్సెస్ లక్ష్మీనగరం మధ్య కొనసాగగా చింతలగూడెం టీం విజయం సాధించింది. మరొక మ్యాచ్‌లో



కాటాయిగూడెం వర్సెస్ గౌరవరం టీం మధ్య కొనసాగగా కాటాయిగూడెం జట్టు విజయం సాధించింది. మరొక మ్యాచ్‌లో పైడిగూడెం వర్సెస్ శ్రీనగర్ కాలనీ జట్టు తలపడగా శ్రీనగర్ కాలనీ టీం విజయం సాధించింది. శ్రీనగర్ కాలనీ టీం ఆటగాడు శ్రావణ్‌కు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెల్లా శేఖర్, జుంజూరి జైసింహా, చేతులమీదుగా షీల్డ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సోందె మల్లుదొర, హేమంత్, ముత్యాలరాధ, రఘు, సుమన్, ప్రదీప్‌వర్మ, రాజ్, ఎస్.ఎస్.రెడ్డి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.




# పేద దళితులకు దరి చేరని దళిత బంధు

**-దళిత బంధు కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు**

**-పైరవికారులకేనా పథకం అంటూ ప్రశ్నిస్తున్న వైనం**

**-పేదరికంలో అల్లాడుతున్న ఓ దళిత కుటుంబం**

**-దుమ్ముగూడెంలో దళితబంధు కింద 15 యూనిట్లు అందజేత**

**-ఇంకా ఎంతో మంది నిరుపేదలు ఎదురుచూపులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పేద దళితులకు దరి చేరట్లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఎంతో మంది పేద దళితులు ప్రభుత్వం అందించే దళిత బంధు కోసం ఎదురుచూస్తూ ఎంతో ఆశతో ఉన్నారు. కొంతమంది పైరవీకారుల ద్వారా ప్రయత్నిస్తేనే దళిత బంధు అందుతుందని దళారులు చేతివాటం చూపిస్తూ దళితులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దుమ్ముగూడెం మండలంలో అనేకమంది నిరుపేద దళితులు దళితబందు పథకం తమ దరి చేరట్లేదని ఆందోళన వెలుబుచ్చుతున్నారు. మండల పరిధిలోని ఆంధ్రకేసరినగర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత కుటుంబం పేదరికంతో అల్లాడుతున్న వైనం ప్రభాతవార్త కంట పడింది. ఇలాంటి కుటుంబాలు ఎన్నో పేదరికంలో మగ్గుతూ కూలీ, నాలీ చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. నిజంగా ఇటువంటి వారి కోసమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు పథకం దరి చేరితే ఆ కుటుంబాలు పేదరికం నుండి అభివృద్ధి బాటలో



పయనించే అవకాశాలు మిండుగా ఉన్నాయి. ఇకపోతే ప్రభుత్వం అందించే దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారుల సంఖ్యను పెంచాలని దళిత కుటుంబాలు కోరుకుంటున్నాయి. ఇప్పటివరకు దుమ్ముగూడెం మండలంలో మొదటి విడతగా 17 యూనిట్లే మంజూరు అయ్యి దళిత కుటుంబాలకు తేగా ఇంకా ఎంతో మంది దళిత కుటుంబాలు దళిత బంధు పథకం కోసం ఎదురుచూస్తున్నాయి.

**-పేదరికంలో అల్లాడుతున్న కుటుంబం**

దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆంధ్రకేసరి నగర్ గ్రామంలో కోరె క్రిష్ణజ్యోతి అనే దంపతులకు ఆరుగురు సంతానం. అందులో ఒక అమ్మాయికి పెళ్ళి అవ్వగా మరో ఐదుగురు పిల్లలతో పేదరికంలో మగ్గుతున్నారు. ఎటువంటి ఆధారం లేక కాలం వెల్లబుచ్చుతూ తమ పేదరికాన్ని ప్రభాతవార్తకు చెబుతూ కన్నీరుమున్నీరు అయ్యారు. కోరె క్రిష్ణ, జ్యోతి దంపతులకు ప్రస్తుతం ఇద్దరు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల తమ కూతురు గీతను 8వ తరగతి వరకే చదివించి చదువు మానిపించామని, అబ్బాయి ప్రదీప్ తమతో పాటు కూలీ పనులకు వస్తూ కుటుంబాన్ని లాగుతున్నాడని తెలిపారు. అలాగే చిన్నపిల్లలైన హరిణి, హర్షిణి, ప్రణయ్ సమీప శ్రీనగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నాడని, రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి ప్రభుత్వం దళితుల అభివృద్ధికి అందించే దళిత బంధు పథకం అందితే తమ పిల్లల భవిష్యత్తు పునాది వేసినట్లు అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో ఏడుగురు సభ్యులు ఉండగా ముగ్గురికి మాత్రమే ఆహార భద్రత ద్వారా బియ్యం అందుతున్నాయని, 35 కేజీల అందాల్సిన బియ్యానికి 15 కేజీలు మాత్ర మే అందుతు న్నాయని వాపోయారు. ఎన్ని పర్యాయాలు కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని కన్నీరు మున్నీరు పెట్టుకున్నారు.

**కాలం మారినా .. కట్టెల పొయ్యిమీదే కొనసాగిస్తున్న వంట**

నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కోరె కృష్ణ కుటుంబం కాలం మారుతున్నా కట్టెలపొయ్యి మీదే వంటను కొనసాగిస్తున్నారు. గ్యాస్ పొయ్యి కొనడానికి డబ్బులు లేవని, కట్టెలు తెచ్చుకుంటేనే ఆ పూట వంట వండి కుటుంబసభ్యులకు కడుపునింపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా లాంటి కుటుంబాలు ఎన్నో ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నాయంటూ ప్రభాతవార్త ముందు తమ ధీన స్థితిని వెల్లబుచ్చుకున్నారు.

**-నిరుపేదలకు ముందుగా దళిత బంధు అందించాలి**

పైరవీకారులకే కాకుండా నిజంగా నిరుపేద బ్రతుకులు బ్రతుకుతున్న దళిత కుటుంబాలకు దళిత బంధు అందిస్తే ఎంతో మంది పేదరికం నుండి బయట పడతారని ఆ కుటుంబం చెపుతుంది. తమ వద్ద పైరవీ చేయడానికి పైసలు లేవని, ప్రభుత్వమే నిరుపేద దళితులను గుర్తించి ముందుగా దళిత బంధు పథకాన్ని వారికి అందించాలని కోరుకుంటున్నారు. చిన్నపాటి చుట్టు గుడిసెలో ఉంటూ తమ జీవన పరిస్థితిని అధికారులు గుర్తించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా తమ బ్రతుకులను గుర్తించి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరుకుంటున్నారు.

## చర్ల మండలంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 14వ తేదీన రైతు వేదిక కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల, లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టీఎస్ఎన్పీడీసీఎల్ ఫోర చైర్పర్సన్ పీ.సత్యనారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునఃరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చటం, లో వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్స్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాత పూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి 1 గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. కావున చర్ల, దుముమగూడెం టీఎస్ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టెక్నికల్ మెంబర్ కే.తిరుమలరావు, ఆర్.చరణ్దాస్ (ఫైనాన్షియల్ మెంబర్), ఎన్.నరేంద్ర (ఇండిపెండెంట్ మెంబర్)లు ఉన్నారు.

## పోడు పట్టాలు ఆదివాసీలకే పూర్తి హక్కు -జీఎస్పీ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం గుప్పెన్నగూడెం గ్రామంలో కాక సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1830 సంవత్సరాల నుండి ఆనాధిగా అడవిని నమ్ముకుని అడవిని కాపాడుకుంటూ పోడు భూమి వ్యవసాయం సాగుచేస్తూ ప్రత్యేకమైన జీవన సంస్కృతి సంప్రదాయాలు అవలంభిస్తున్న ఆదివాసీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఖచ్చితంగా ఇవ్వాలందేనని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఏజెన్సీలో చొర బాటుదారులు వచ్చి వారికి అన్ని పార్టీలు వారు మద్దతు పలుకుతూ అందరికి పట్టాలు ఇవ్వాలనడం హాస్యాస్పదం అని, ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారంగా గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని అనడం దానికి మేము స్వాగతిస్తున్నామని, వందల ఎకరాలు గిరిజనేతరుల ఆధీనంలోనే ఉన్నాయని, అసెంబ్లీలోనే స్వయానా కేసిఆర్ చెప్పారని అన్నారు. ఈ సమావేశంలో పాయల అరవింద్, శ్యామల దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దుమ్ము గూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. మహిళల పట్ల బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజేపీ పార్టీ వైఖరిని అద్దం పట్టే విధంగా ఉందని నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తెల్లం భీమరాజు, సోడి తిరుపతిరావు, సర్పంచ్లు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, కణితి లక్ష్మణ్, కెల్లా శేఖర్, మోతుక్కూరి శ్రీకాంత్, జిలకర గంగరాజు, జంగిటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :



మీ కోసం మేమున్నాం సహాయక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారంతపు జీవితకాలం - ప్రతీ ఆదివారం న్నదానం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం సుబ్రహ్మణం, హిమజ దంపతుల సహకారంతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 350 మందికి అన్నదానం చేశారు. అదేవిధంగా హైద్రాబాద్ వాస్తవ్యులు రమాకాంత్ అనురాధ దంపతుల సహకారంతో 200ల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. గత వారం కంటే అధిక సంఖ్యలో ప్రజలు రావడం, వారికి ఎంత అవసరమో తెలియజేస్తుందని అన్నారు. ఇలా అన్నదానం చేయడం మనస్సుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల రమణ మాస్టారు, మర్ల ప్రసాద్, దత్తు, ఎంవీఎస్ఎన్ చారి, దొడ్డి సూరిబాబు, గొట్టిపాటి శ్రీనివాసరావు, తాండవ రాయుడు, ఇర్సవడ్ల రాము, రమణారావు, ఇర్ప తిరుపతిరావు, సొల్లంగి నాగేశ్వరరావు, దొడ్డ ప్రభుదాస్, అలవాల మురళి, తిరువాయిపాటి రాజేష్, మర్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననల్లిబెట్టి గ్రామంలో కొనసాగుతున్న సీసీఏ క్రికెట్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో సీసీఏ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం కొనసాగింది. ఎర్రబోరు, రామారావుపేట గ్రామాల మధ్య జరిగిన మ్యాచ్లో రామారావుపేట జట్టు విజయం సాధించింది. మంగువాయిబాడువా, పైడాకులమడుగు గ్రామాల మధ్య జరిగిన మ్యాచ్లో పైడాకులమడుగు జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్లుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సీపీఐ నాయకుడు కుంజా శ్రీనివాస్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాంగ్రెస్ నాయకులు తెల్లం హరికృష్ణ, రేసు శ్రీను, ఉపసర్పంచ్ మడకం భూపతిరావు, కణితి లక్ష్మణ్, చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఫీల్డ్ను అందించారు. ఈ కార్యక్రమంలో సీసీఏ నిర్వాహక కమిటీ సభ్యులు తునికి కామేష్, రవి, చంటి, జయరావు, రాజు, సాయి, నాగార్జున, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు అందేదెప్పుడో..?

**- ఉపాధ్యాయ సంఘాల ప్రశ్న**



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఉద్యోగుల ఉపాధ్యాయుల వేతనాలను ప్రతి నెల ఒకటిన చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందులో మండల శాఖ అధ్యక్షుడు ఎ.రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి నెల 12వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు ఉద్యోగుల వేతనాలు అందలేదని అన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పిన ప్రభుత్వం నేడు అలా లేదన్నారు. సకాలంలో వేతనాలు అందక ఉద్యోగులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కుబేర్‌లో పెండింగ్ ఉన్న బిల్లులు డీఏ, పీఆర్‌సీ ఎరియర్‌స, జీపీఎఫ్, ఎస్ఎల్, మెడికల్ మొదలైన బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని, ఈ సమస్యల గురించి గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భ్రాగమని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేది ఉద్యోగులేనని తెలిపారు. బంగారు తెలంగాణలో ఉద్యోగుల వెతలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం సహృదయంతో ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని వేతనాలను సకాలంలో చెల్లించాలని, పెండింగ్ బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కె.అన్నపూర్ణ, కె.శేషగిరి, బి.పాపారావు, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**టేకులపల్లి, ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 43 ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం ఇక్కడి విశేషం. 1975-76 నుంచి 1982-83 వరకు పదో తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థులందరూ తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో అపూర్వంగా కలుసుకున్నారు. ఆయా సమయాల్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించుకున్నారు. తమకు బోధించిన ఉపాధ్యాయులే కాకుండా, ఆయా సమయాల్లో చదువుకున్న విద్యార్థులు కూడా వివిధ వృత్తుల్లో స్థిరపడి, కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగం విరమణ కూడా చేసిన వారు ఉండటం విశేషం. ఆసమయంలో బోధించిన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, పీఈటీ రాజు, మరో ఉపాధ్యాయుడు జేమ్స్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కలయికకు మూలం 1980-81 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న ఓ విద్యార్థి కుమారుని వివాహ వేడుకల్లో కలుకోవడంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పునాది పడింది. వెనువెంటనే వాట్సాప్ గ్రూప్‌ను ముత్యాలంపాడు పాఠశాల పూర్వ విద్యార్థుల పేరుతో ఓ గ్రూపును ఏర్పాటు చేసి తెలిసిన వారి నెంబర్లు చేర్చి, మరికొందరు తెలిసే విధంగా నెంబర్లు యాడ్ చేసి రెండు నెలల వ్యవధిలోనే కలయికకు తేదీ నిర్ణయించుకొని సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహజంచారు. అప్పుడు బోధించిన అనేక మంది ఉపాధ్యాయులను ఆహ్వానించారు. తాము చదువకున్న రోజుల్లో స్థితిగతులు, బోధన, చదువుపై శ్రద్ధ, ఈనాడు తమ జీవితాలకు పునాది అయిందని కొనియాడారు. ఐదు సంవత్సరాల పదో తరగతి బ్యాచ్‌లకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అపూర్వంగా కలిసిన సందర్భంగా అప్పుడు బోధించిన మరో సీనియర్ ఉపాధ్యాయుడు మహ్మద్ గాలీబ్‌ను లేవలేని స్థితిలో ఉండటంతో విద్యార్థులంతా ఇంటికి వెళ్లి సత్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులందరూ కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోతీలాల్, పూర్వ విద్యార్థులు, ఎం.నాగేశ్వరరావు, బి.సాములు, వి.నారాయణ, ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్లు, ఆర్.రాజు, పీఈటి వెంకటేశ్వర్లు, సైదులు, సత్యనారాయణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులతో కలిసి ఏదైనా కార్యక్రమం చేపట్టేందుకు నిధుల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు పరీక్షా అట్ట, పెన్ను, పెన్సిల్, స్కేల్‌ను విద్యార్థులందరికీ పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందించారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**కొడకండ్ల, మార్చి12 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. గౌడ సోదరులు ఒక తాటిచెట్టుకు మంత్రి దయాకర్‌రావు పేరుపెట్టుకున్నట్లు కల్లు ఒక పట్టుపట్టాలని వారు అభ్యర్థించడంతో వారి కోరిక మేరకు మంత్రి దయాకర్‌రావు కల్లు రుచి చూశారు. సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని, అతి చిన్నకుటుంబంలో పుట్టి గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, ఆయన కేవలం వ్యక్తి మాత్రమే కాదని ఒక శక్తిఅన్నారు. నిజాం పాలనపై తిరుగుబాటు చేసి బానిస పాలనపై యుద్ధం ప్రకటించారని, ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టమని, ఆయన పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని అన్నారు. అలాగే సీఎం కేసీఆర్ మనసునన మహారాజు అని, హైదరా బద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక భవనం ఏర్పాటు చేస్తున్నారని, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో గౌడ కమ్యునిటీ హాలు కట్టించామన్నారు. గిరక తాళ్లు ఏర్పాటు చేయాలని, కల్లు బాగా వస్తుందని రెండేళ్ల కింద పాలకుర్తి నియోజకవర్గంలో గిరకతాళ్లు పెట్టించినట్లు తెలిపారు. ఆదిశగా గౌడ సోదరులు ఆలోచించాలని, అవసరమైన స్థలం కూడా కేటాయిస్తానని, సీఎం గౌడ్‌ల కోసం ఎంతో చేస్తున్నారన్నారు. వైన్‌షాపులో పదిహేనుశాతం రిజర్వేషన్లు కల్పించారని, కంఠమహేశ్వర దేవుడిపేరున నియోజకవర్గంలో 20కిపైగా గుడులు కట్టించినట్లు, అనంతరం గౌడ నాయకుడు నాగపురి రాజలింగం మాట్లాడుతూ సర్వాయి పాపన్న చరిత్ర గొప్పదని, 12మందితో ప్రారంభించి 12వేల మంది సైన్యాన్ని తయారుచేశాడని, పాపన్న చరిత్ర ప్రపంచానికి ఇంకా తెలియాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం పాపన్న జయంతి, వర్ధంతి నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మంత్రి దయాకర్‌రావు కూడా పాపన్న విగ్రహాలు పెట్టిస్తున్నవారిని అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి ఉత్సాహంగా వేడుక జరిపారు. అదేవిధంగా కొడకండ్ల, జలాలుపురం రోడ్డుకు సోలార్ వరకు 1300మీటర్ల నిర్మాణం పనులకు మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల గౌడసంఘం నాయకులు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## వార్షిక అకౌంట్స్‌పై అవగాహన నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో ఆదివారం 2022-23 ఆర్థిక సంవత్సర అకౌంట్స్‌పై ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీఎం (ఎఫ్అండ్ఏ) బి.రాంచందర్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా క్లోజర్ ఆఫ్ అకౌంట్స్ భాగముగా గనులు, విభాగాలు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సర క్లోజర్ ఆఫ్ అకౌంట్స్‌పై అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావు, ఏజీఎం (ఐడీ) గిరిధరరావు, డీజీఎంలు విజయ్‌భాస్కర్, విజయ్‌శేఖర్‌బాబుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆనంద్ నోటరీ పదవీ కాలాన్ని పెంచడం పట్ల హర్షం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణానికి చెందిన న్యాయవాది దంతాల ఆనంద్ నోటరీ పదవీ కాలాన్ని పొడగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మున్నూరుకాపు సంఘం నాయకులు మిరియాల చంద్రమోహన్, పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు పింగళి నరేష్, నాయకులు పగడాల చందు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, పలువురు ఉపాధ్యాయులు, వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రథమంగా 2007లో నోటరీ బాధ్యతలు తీసుకున్న ఆనంద్ పదవీ కాలాన్ని మరోఐదు సంవత్సరాలు పొడగిస్తూ కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్ న్యూ దిల్లీ నుంచి ఉత్తర్వులు ఆయనకు అందాయి.

## పాత్రికేయుడికి నిత్యావసర వస్తువుల అందజేత



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న వార్త దినపత్రిక పాత్రికేయుడు భాస్కర్‌రావును సీటీటైమ్స్ జిల్లా బ్యూరో, సీనియర్ పాత్రికేయుడు పెద్దబోయిన రవిందర్ యాదవ్, సీనియర్ పాత్రికేయుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఏమాత్రం అధైర్యపడవద్దని అందరం అండగా ఉంటామని భరోసానిచ్చారు. పాత్రికేయులుగా అందరం ఒకరికి ఒకరు తోడ్పాటునందించుకోవాలని, ప్రతి ఒక్క పాత్రికేయుడు తోటి పాత్రికేయుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో తమ వంతు సాయంగా నిత్యావసర సరుకులను అందజేశారు.

## దుర్గామాత ఆలయానికి తిరుపతిరెడ్డి విరాళం

**బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :** మండలంలోని మాన్‌సాన్‌పల్లి గ్రామంలో దుర్గామాత ఆలయానికి రూ.20వేలను బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల తార, శ్రీధర్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గీసా సందీప్, బూత్ అధ్యక్షులు మ్యాకల రమేష్, బాలకిషన్, సంతోష్, మహిపాల్ పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



*పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త :*
తెలంగాణ మహిళలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండిసంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంజయ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకుని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీకి రాష్ట్రంలో రోజురోజుకు ఆదరణ తగ్గడం తట్టుకోలేక బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండిసంజయ్‌కి ఉన్న పని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడుపి. నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి. శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్‌లు యాకాంతరావు, భాస్కర్‌రెడ్డి, నాయకులు ఎల్లయ్య, ధరావత్ యాకూబ్, రాఘవరావు, రంగయ్య, శ్రీనివాస్, మాధవి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాఫర్‌గూడెంలో పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ ప్రారంభం



*రఘునాథపల్లి, మార్చి12 ప్రభాతవార్త :*
మండలంలోని జాఫర్‌గూడెం గ్రామపరిధిలో ఆదివారం నూతనంగా అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌ను, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్దె వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యాధునిక టెక్నాలజీ ద్వారా నెలకొల్పబడిన పీవీఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్ యొక్క సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలోజిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ బెల్దే సతీష్, జనగామ కెనెరా బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారులు, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి చెంచు రమేష్, కావటి భాస్కర్‌యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తా, వారికి అండగా ఉంటా

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం స్టేషన్ రోడ్లో గల మహేశ్వర గార్డెన్స్‌లో 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి తనెప్పుడు కట్టుబడి ఉన్నాని వ్యాపారస్తులు వారి వారి సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని వాటన్నింటికి తగిన పరిష్కారం చూపుతాననిహామి ఇచ్చారు మెయిన్‌రోడ్ జంక్షన్‌లలో ట్రాఫిక్ పార్కింగ్ సమస్య అధికంగా ఉన్నట్టు వ్యాపారస్తులు తెలిపారని వాటికి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం 23వ డివిజన్లో జరిగిన కార్యక్రమాలకు హాజరై 14, 01, 624 విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను 14 మంది లబ్ధిదారులకు స్వయంగా ఎమ్మెల్యే నరేందర్ అందజేశారు. కళ్యాణలక్ష్మి పథకం పేద ఆడబిడ్డలకు వరంగా మారిందని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ అశ్వారావుపేటకు సెంట్రల్ లైటింగ్ అనేది ఒక చిరకాల కోరిక అని పట్టువీడని విక్రమార్కుడిలా ఉండి మెచ్చా రూ. 23.50కోట్లతో నిధులు మంజూరి చేయిస్తూ జీవో విడుదల చేపించారని అన్నారు. ఇందుకు ధన్యవాదాలు తెలుపుతూ మెచ్చాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వినాయకపురం ఎంపిటిసి మారుతి లలిత, బిఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీ హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం



*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ (ఆంధ్ర భాషాభివర్ధిని ఎయిడెడ్) హైస్కూల్‌లో 1992-93 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎంపీపీ మేకళ కళింగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటేనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రాథమిక విద్య, బాల్యస్నేహితులను జీవితకాలం మరిచిపోలేమన్నారు. అనంతరం సమ్మేళన కార్యక్రమంలో ముప్పై ఏళ్ల తరువాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు వారి గతస్మృతులను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ ఎన్ఎస్‌యుఐ యూత్‌నాయకుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన నాయకులు



*బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :*
హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన పూర్వ ఎన్ఎస్‌యుఐ, యూత్‌కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనంలో బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ ఎంపీటీసీ మహ్మద్ మసూద్‌తోపాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, మైనార్టీ నాయకులు నజీర్ పాల్గొన్నారు. డాక్టరన రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి నదీం జావేద్ రోహిత్ చౌదరి సీఎల్పీ నేత బట్టివిక్రమార్క, పీసీసీ వర్కింగన ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యలు పాల్గొని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు కష్టపడాలన్నారు. భవిష్యత్‌లో ఎన్ఎస్‌యుఐ యూత్‌కాంగ్రెస్‌లో పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు.




## చిలకలగండి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వినాయకపురం వద్ద వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవ వాల్‌పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఇఓలు కలిసి మెచ్చా స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి జాతర ఆహ్వానం పలుకుతూ పోస్టర్‌ను మెచ్చాచే ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ పోలమ్మ జాతర పురష్కరించుకొని మెచ్చాను కలుసుకున్న నిర్వాహకులు జాతరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాషరావు, మోహన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఏనుగు గుర్తు కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*
బహుజన సమాజ్ వాజీ పార్టీ(బిఎస్పీ) గుర్తు అయిన ఏనుగు గుర్తును గడప గడపకు పరిచయం చేస్తూ నాయకులు ప్రచారం చేశారు. ఆదివారం మండలంలోని పేరాయిగూడెం మోడల్ కాలనీలో దాదాపు 300ల కుటుంబాలకు జిల్లా అధ్యక్షులు మడకం ప్రసాద్ దొర, నియోజకవర్గ అధ్యక్షులు సంగం దుర్గారావులు ప్రచారం చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏనుగు గుర్తును ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లమందల పెంటయ్య, రాయల పోలయ్య, వినోద్, చక్రపాణి, సురేష్, సుహాసిని, ప్రకాష్, నాగుల్‌మీర తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో మెగా వైద్యశిబిరం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో అశ్వారావుపేటకు చెందిన జీవన్ శ్రీ మల్టి స్పెషాల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి ప్రారంభించారు. ఈ శిబిరంలో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన గిరిజనులు హాజరైన వైద్యపరీక్షలు చేయించారు. పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పూర్ణచంద్, డాక్టర్ భవ్య సుధశ్రీ, సర్పంచ్ కంగాల పరిమేశ్, నర స్రయ్య, కుమారస్వామి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో సన్నాహక సమావేశం

**-పోస్టర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నేతలు -గ్రామాల్లో విస్తృత ప్రచారం**
**-కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణ-మండల కాంగ్రెస్ అధ్యక్షులు**





*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 12*

రాష్ట్ర పిసిసి ఆదేశానుసారం హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార ్యక్రమానికి సంబందించి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యనేతలతో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కాంగ్గరెస పారీ ్ట అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. రాహుల్‌గాందీ జోడోయాత్ర దిగ్విజయంగా విజయవంతం అయిన సందర్భంగా దానికి అనుసంధానంగా గ్రామాల్లో హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమ కార్యాచరణపై నేతలు తమ అభిప్రాయాలు వెల్లడించారు మండలంలో ప్రతి గడపకు వెళ్తూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే చయబోయే పనులను గురించి వివరించేందుకు నేతలు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఏకాభిప్రాయానికి వచ్చారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్‌ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి దారావత్ వినోద్‌లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలందరితో మమేకమై కాంగ్రెస్ వాదాన్ని వినిపించాలన్నారు అధికారం కోసం బిఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు తెలపాలన్నారు. దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి ఏమైందని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు జరగలేదని తెలిపారు. రైతు ఋణమాఫీ, రిజిస్ట్రేషన్‌చార్జిలు పెంపుదల, ధరణి పేరుతో రైతులకు దగా, ప్రస్తుత ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. చేతికి ఐదు వేళ్లలాగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే సారి రూ. 2లక్షల ఋణమాఫీ, మహిళలకు రూ. 500లకే గ్యాస సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి రూ. 5లక్షల ఆర్ధిక సహాయం, ఏడాది 2లక్షల ఉద్యోగాల బర్తీ, ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే కనీస పెన్షన్ సౌకర్యం కల్పిస్తుందని చెప్పారు ఐక్యతతో పార్టీ శ్రేణులు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారావత్ భద్రునాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, ఓం ప్రకాష్ బూబ్, చట్టు వీరభద్రం, తాజుద్దీన్, పోలగాని శ్రీనివాస్, పాటి నరసయ్య, సొసైట డైరక్టర్ హీరాలాల , తాడ్వాయి రాములు, బానోతు బీముడు, తోటకూరి రాంబాబు, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కవితను అవమానించిన బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం





*వైరా, మార్చి12,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కవితను ఉద్దేశించి 8వ తారీఖు అన్న మాటలకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వైరాలో ఆదివారం మధిర క్రాస్ రోడ్డులో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. శవయాత్రగా క్యాంపు ఆఫీస్ నుండి శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మహిళా ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్దం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ప్రపంచమంతా మహిళలు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ తెలుగింటి ఆడబిడ్డ గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని చూడకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు అహంకారపూరితంగా మాట్లాడితే బండి సంజయ్‌కు రాబోయే రోజుల్లో ఇలాగే ప్రవర్తిసేనత ఇంతకంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. మహిళా గౌరవ ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్‌లు చెప్పులతో దిష్టిబొమ్మను కొడుతూ బండి సంజయ్‌ని తీవ్రంగా హెచ్చరించారు. ఇలా పిచ్చోడులాగా నీ ప్రవర్తన ఉంటే అహంకారంగా పిచ్చి పిచ్చగా మాట్లాడితే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మహిళలు ఆవేశంతో మాట్లాడారు. మా జాగృతి అక్క కవితమ్మకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, భారాస పట్టన అధ్యక్షులు మద్దెల రవి, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రవీందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్‌లు మాదినేని సునీత, కర్నాటి నందిని, ఏదునూరి పద్మజ, దారెల్లి పవిత్రకుమారి, భారాస జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మచ్చా బుజ్జి, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కోటయ్య, తడికమళ్ళ నాగేశ్వరరావు, రామారావు, కర్నాటి హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, మరికంటి శివ, ఏదునూరి శ్రీను, నాగరాజు, బీబాసాహెబ్, నాగరాజు, వేముల రవి, చేపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండిసంజయ్ మహిళా లోకానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి

*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*

మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండిసంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్‌వీ జనగామ జిల్లా కోఆర్డినేటర్లు డాక్టర్ మేడారపు సుధాకర్, రావుల తిరుమల్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మహిళలపట్ల గౌరవం లేదని, జాతీయస్థాయిలో మహిళల పక్షాన ఉద్యమాలు చేపడుతున్న కవితపై బీజేపీ జేబు సంస్థలైన ఈడీ కక్ష సాధింపుతో ఈడీని ఉసిగొలిపి అరెస్టు చేయాలని చూస్తున్నారని అయినా ధైర్యంగా ముందుకు వెళ్లివచ్చిందన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ లాగా తప్పించకుని తిరగట్లేదని అన్నారు. బండి సంజయ్ గుజరాత్ లీడర్ల చెప్పులు మోస్తూ తెలంగాణ పరువు తీస్తున్నాడని ఆయనను రాష్ట్రం




నుంచి తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, తక్షణమే మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రొండ్ల ఉపేందర్‌రెడ్డి, బత్తిని సాగర్‌గౌడ్, పవన్‌కుమార్, సాయికృష్ణ పాల్గొన్నారు.




## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 12*

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు ఆదివారం బ్యారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ సెంటర వద్ద రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్దం చేసారు. బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మకు చీపురుకట్ట, చెప్పుల దండ మెడలో వేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పెదబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ ఒక ఉన్నతమైన పదవిలో కొనసాగుతూ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. బిజెపి పార్టీకి మహిళలపై ఉన్న గౌరవం ఏమిటో అర్దమౌతుందని తెలిపారు. బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని ఆయన వ్యాఖ్యలను తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, తోటకూరి రాంబాబు, వాంకుడోతు నరేష్, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, తోటకూరి శోభారాణి, ఎర్రబెల్లి రఘు, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, రాంకిషోర్ నాయక్, బానోతు కోటి, మైనార్టీ నాయకులు షేక్ గౌస్‌పాషా, మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, బానోతు వీరన్న(చక్రం), ఆదెర్ల రామారావు, చెవుల చందు, ఠాగూర్, జూపలి రాము చందర్, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పర్యటిస్తున్న విజయబాయి



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 12*

సింగరేణి మండలంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్యానల్ ఎంఎల్‌ఏ అభ్యర్ది బానోతు విజయాబాయ ఆదివారం వివిధ కార్యక్రమాలో పాల్గొన్నారు. మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ సోదరుడు నిశ్చితార్ధ కార ్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా కారేపల్లిలో కందుకూరి గురప్ప గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్దిక సహాయం అందజేసారు. బిసి కాలనీలో వెంకన్న అనే వృధ్దుడు మృతి చెందగా కుటుంబసబ్యులను పరామర్శించారు సంతోష్ అనే యువకుడు ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబానికి ఆర్దిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటి వర్గీయులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, ఎస్‌కె మజీద్‌పాషా, దాచేపల్లి శ్రీనివాసరెడ్డి, వార్డు సబ్యులు టంటం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి వాయిదా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నేడు సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కమిషనర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ హైదరాబాద్ వారితో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నందున నేడు జరగబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని

# మిషన్ భగీరథ నీరు అందక ప్రజల ఇబ్బందులు

### లోకారం వద్ద పైప్‌లైన్ పగిలి నీరు అందించడంలో నాలుగు రోజుల నుంచి అధికారుల నిర్లక్ష్యం..

కల్లూరు, మార్చి 12, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని లోకవరం వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి గత నాలుగు రోజులు అవుతూన్న మరమ్మత్తులలో ఆలస్యం అవుతున్నందున కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, తల్లాడ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోకవరం వద్ద పైప్‌లైన్ పగలటం వలన మరమ్మత్తులు కూడా ఆలస్యం కావడం వలన నాలుగు మండలాల్లోని ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు అందించాల్సిన మిషన్ భగీరథ నీరు ఈ మధ్యకాలంలో ప్రతి నెలా పైప్‌లైన్ పగిలిపోవడం, లీకేజీలు కావడం తరచూ అంతరాయం కలుగుతోంది. అధికారుల పర్యవేక్షణా లోపం త్వరితగతిన ఎక్కువ సిబ్బందిని ఉంచి వెంటనే మరమ్మత్తులు చేయాల్సింది పోయి నాలుగు రోజులు దాటినా గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని వలన స్వచ్ఛమైన నీరు అందక గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మత్తులు త్వరగా చేసి మంచినీరు అందించాలని ఆ శాఖ అధికారులను



నాలుగు మండలాల ప్రజలు కోరుతున్నారు. పైప్‌లైన్ లీకేజీలు, పైపులు పగలటం, నీరు కల్తీ కావడంతో మిషన్ భగీరథ లక్ష్యానికి తరచూ తూట్లు పడుతున్నవి.

# అన్నారుగూడెం పూర్వ విద్యార్థినికి ఓయూ డాక్టరేట్

తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త

1998లో అన్నారుగూడెం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన యలగందుల కనకదుర్గకు ఉస్మానియా యూనివర్శిటీలో డాక్టరేట్ పట్టా పొందారు. కనకదుర్గ తల్లాడ సూర్య కళాశాలలో ఇంటర్మీడియెట్, ఖమ్మం డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో బిఏ తెలుగు పూర్తి చేసి, హైద్రాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలలో ఎంఏ తెలుగు ఉత్తీర్ణత సాధించారు. అన్నారుగూడెం నివాసి యలగందుల రంగాచార్య, గోవిందమ్మల కుమార్తె కనకదుర్గకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేయటం పట్ల ఓయూ ఆచార్యులు తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ సి. ఖాసీం, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు





ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ప్రొఫెసర్ సూర్య ధనుంజయ, ప్రొఫెసర్ ఎస్. రఘు, తల్లిదండ్రులు, సోదరీ సోదరులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మారెళ్ళ మమత కనకదుర్గను అభినందించారు.

## సత్తుపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం

### కాంగ్రెస్ నుంచి టిడిపి లోకి 10 కుటుంబాలు చేరిక

సత్తుపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోకవర్గం సత్తుపల్లి పట్టణంలోని 11వార్డు వెంగళరావు నగర్‌లోఆదివారం మండల టీడీపీ కో ఆర్డినేటర్ బొంతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు, మధిర నియోజకవర్గ అబ్జర్వర్ డా. వాసిరెడ్డి రామనాథం, పార్లమెంట్ నాయకులు గుత్తా సీతయ్యలు పాల్గొన్నారు. 11వ వార్డులోగల మైనార్టీ నాయకులు షేక్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం హయాంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేసిన



అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలోపెనుబల్లి మండల టీడీపీ కోఆర్డినేటర్ ఎలమర్తి నాగాంజనేయులు, పాకాలపాటి సీతారం, కోట సత్యనారాయణ, కంచర్ల వెంకటేశ్వర్లు, చల్లగుళ్ల అప్పారావు, నాని, పాపారావు, దార ప్రసాద్,లక్ష్మణరావులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి లక్ష్యాలను చేరుకోవాలి

### గాయత్రి కళాశాలలో వీడ్కోలు సభలో కరస్పాండెంట్

సత్తుపల్లి,మార్చి 12, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కళాశాల కరస్పాండెంట్ కూసంపూడి మధుసుధన్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి మండలంలోని గాయత్రి కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మధుసుధన్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు మనోధైర్యంతో హాజరు కావాలని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల



భవిష్యత్‌కు ఇంటర్మీడియట్ విద్య కీలకమైందని మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, ఎం.శ్రీధర్, జి.వీరారెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## లంకపల్లి హెల్త్ సబ్ సెంటర్‌కి వసతులు కల్పించండి



పెనుబల్లి, మార్చి 12, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకపల్లిలో ఇటీవల నూతనంగా హెల్త్ క్లబ్ సెంటర్‌ను మంజూరుచేసి ఏర్పాటు చేశారు. అందులో భాగంగా సబ్‌సెంటర్లో ఎఎన్ఎం, ఆశా వర్కర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, అటెండర్, ఇన్వర్టర్, రోగులకు మంచినీటి సౌకర్యం, సబ్ సెంటర్ చుట్టూ ప్రహరిగోడ లాంటి వసతులు కల్పించాలని ఆదివారం లంకపల్లి సర్పంచ్ ముత్వా సరోజిని వైద్యశాఖ అధికారులకు విన్నవించారు.

## ఆర్‌కె పౌండేషన్ అధినేత రాధాకృష్ణ ఆర్థిక సాయం అందజేత



సత్తుపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:

ఆర్‌కే పౌండేషన్ అధినేత రాధాకృష్ణ ఓ నిరుపేద కుటుంబానికి రూ. 80 వేలు ఆర్థిక సహాయం అందించి దీని ద్వారా జీవనం గడిచే విధంగా ఓ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయించి మరో సారి పలువురికి ఆదర్శంగా నిలిచారు. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న నన్నేసాహెబ్, నాగూర్‌బి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. నన్నేసాహెబ్ లారీ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. లారీ క్లీనర్‌గా రోజు వారి విధులకు వెళ్లడం జరిగింది. ఈ నేపధ్యంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై నడుము పూర్తిగా పనిచేయకుండా పోయింది. నన్నేసాహెబ్ మంచానికే పరిమితమవడంతో ఆ కుటుంబ పోషణ రోజు రోజుకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని ఆర్‌కే పౌండేషన్ అధినేత రాదాకృష్ణను సంప్రదించగా, వారి పరిస్థితిని వివరిస్తూ ఓ వీడియో రూపంలో సోషల్ మీడియా ద్వారా చాలా మంది సానుకూలంగా స్పందించడం జరిగింది. ఆర్‌కే పౌండేషన్ ఆధ్వర్యంలో ధన రూపేనా కాకుండా రూ. 80 వేలు అందించి వారికి శాశ్వతంగా టిఫిన్ సెంటర్ నడుపుకొని జీవనం కొనసాగించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం టిఫిన్ సెంటర్ ప్రారంభ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, వార్డ్ కౌన్సిలర్లు ఎస్‌కే మౌలాలీ, ఎస్‌కె. చాంద్‌పాషా, ఆనందరావులు పాల్గొని ప్రారంభించిన అనంతరం నన్నేసాహెబ్‌కు వీల్ ఛైర్‌ను కూడా అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కూసంపూడి మహేష్ మాట్లాడుతూ నన్నేసాహెబ్ కుటుంబానికి ఎళ్ల వేళలా ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె. ఫౌండేషన్ సభ్యులు ఎస్‌కె. మౌనిక, మెట్టల వరలక్ష్మీ, ఇనపనూరి సైదేశ్వరి, జోగ సీత, రావూరి స్వాతి, రావూరి దీపిక, యనమల అజయ్, కొండ సంజన, కంచర్ల వేణు పాల్గొన్నారు

## 14న ఖమ్మంలో ఆర్యవైశ్య సంఘం రిలే నిరాహార దీక్ష

సత్తుపల్లి,మార్చి 12, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఖమ్మం ఆర్యవైశ్య మహా సభ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఖమ్మం ధర్నా చౌక్‌లో నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వాసు పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో ఆదివారం పత్రికలతో ఆయన మాట్లాడుతూ బుధవారం ఒక్క రోజు జిల్లా కేంద్రమైన ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఖమ్మం జిల్లా నలు మూలల నుంచి ఆర్యవైశ్య సోదర, సోదరి మణులు పెద్ద ఎత్తున హాజరై దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన కందాళ దంపతులు



***తిరుమలాయపాలెం, మార్చి 12 ప్రభాతవార్త:***
పిండిప్రోలు గ్రామ సర్పంచ్, ప్రజాపంథా సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి, ఆయన సతీమణి విజయమ్మ ఆదివారం పిండిప్రోలు గ్రామంలోని నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగేశ్వరరావు అనునిత్యం గ్రామ అభివృద్ధి గురించే ఆలోచించేవారని, ఆయన మన మధ్య లేకపోయినా చేసిన అభివృద్ధి చిరకాలం గుర్తుండి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భ్యాషబోయిన వీరన్న, ప్రజాపంథా మండల కార్యదర్శి నాగేశ్వరరావు, రవీందర్, సొసైటీ వైస్ చైర్మన్ రాజు, పరికపల్లి చంద్రశేఖర్, దూదిమెట్ల శ్రీను పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం



***కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:***
వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి మారయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య అధ్యక్షతన జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సభలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల మంది జనాభా ఉన్నప్పటికి ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. కనీసం సంక్షేమ పథకాలు కూడా అవకాశం కల్పించకపోవడంతో వడ్డెరలు దుర్భర



జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తే సరైన గుర్తింపు వస్తుందన్నారు. మన హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. త్వరలో లక్ష మందితో హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. సభ ప్రాంగణం జై వడ్డెర జై జై వడ్డెర నినాదాలతో మారు మ్రోగింది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వడ్డెరలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళ అధ్యక్షురాలు తిరుమలాదేవి, రాష్ట్ర మహిల అధ్యక్షురాలు రేణుక, రాష్ట్ర నాయకులు నారాయణ, నర్సింహా, హనమయ్య, మల్లేష్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీసీడి వర్గీకరణ సాధనకోసం పాదయాత్ర

***పాలకుర్తి, మార్చి12 ప్రభాతవార్త :***
కేంద్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేయకుండా ఇబ్బందులు పెడుతుందని ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు పాదయాత్ర చేపట్టను న్నట్లు ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. దళిత కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు రాజధాని ముట్టడి చేపట్టినట్లు వారు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం లేదన్నారు. మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభు త్వంపై పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకు లు రాజశేఖర్, ఎడవెల్లి సోమశేఖర్, యాదగిరిస్వామి పాల్గొన్నారు.

## నాగేశ్వరరావుకు పొంగులేటి నివాళి



***తిరుమలాయపాలెం, మార్చి 12 ప్రభాతవార్త:***
పిండిప్రోలు గ్రామ సర్పంచ్, ప్రజాపంథా సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావుఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. నాగేశ్వరరావు ఆదర్శ కమ్యూనిస్ట్ అని, అలాంటి వారు అరుదుగా ఉంటారని, ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ప్రజాపంథా మండల కార్యదర్శి కోమటి నాగేశ్వరావు, కార్పొరేటర్ దొడ్డ నగేష్, సుధాకర్, వెంకటేశ్వర్లు కొప్పుల అశోక్, వెంకటస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా విద్యా సదస్సుకు ఖమ్మం జిల్లా వాసి

***నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:***



గువ్వలగూడెం గ్రామంకు చెందిన వంగూరి బ్రహ్మయ్యకు అరుదైన గౌరవం లభించింది. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియా లోని ప్రభుత్వ టస్మానియా యూనివర్శిటీలో జరిగే అంతర్జాతీయ విద్యా సదస్సుకు బ్రహ్మయ్యకు ఆహ్వానం అందింది. అటు ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా ఐఈఎల్టీ, జీఆర్ఈ శిక్షణను అందిస్తూ విదేశీ యూనివర్శటీలలో ప్రవేశం పొందడానికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయండి

***నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:***



ఈ నెల 16వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు దాదాపు 91 రోజుల పాటు సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టనున్న హథ్ సే హథ్ జోడో పాదయాత్రను కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఇతర అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు విలేకరులతో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పరిధిలో గల బజరహత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామం నుంచి మల్లు భట్టివిక్రమార్క పాదయాత్ర ప్రారంభించి దాదాపు 31 నియోజకవర్గాలలో పర్యటిస్తారని ఆయన చెప్పారు. ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం



***బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :***
ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతకు అభినందనీయమని ఎస్ఐ సృజన్‌కుమార్, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని చౌరస్తాలో జిల్లా నారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి పలు పనులపై వచ్చే గ్రామస్తులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛంద పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లానారయణ కుమారులు జిల్లా శ్రీనివాస్, వార్డుసభ్యుడు గోలి బుచ్చిరాజు, భరత్, వెంకటేష్, కైసర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ



***నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:***
రాజారామ్‌పేట గ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మి, శ్రీనివాసరావు దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకలుకు ఆదివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హాజరై నూతన వధూవరులు నళిని, గోపిలను ఆశీర్వదించారు. అలాగే, అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన అల్గిక రంగయ్య కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేలకొండపల్లికి చెందిన లేండ్ల వెంకటరెడ్డి మనవళ్ళ అన్నప్రసాన కార్యక్రమంకు ఆయన హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నెల నెల వైద్య శిబిరం విజయవంతం




***నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:***
ప్రజల మనిషి, సిపిఎం నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించిన నెల నెల వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంను జనరల్ ఎండి ఫిజిషియన్ డాక్టర్ కొల్లు అనుధీప్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో 154 మందికి వైద్య పరీక్షలు చేసారు. వీరిలో 72 మందికి షుగర్, బిపి, జనరల్ వైద్య సేవలు, 28 మందికి చెవి, ముక్కు, గొంతుకు సంభందించిన వైద్య పరీక్షలు జరిపారు. అలాగే, 54 మందికి కంటి పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో జనరల్ ఎండి ఫిజిషియన్ డాక్టర్ కొల్లు అనుధీప్‌తో పాటు, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ గుడి రాజేష్ రోగులకు వైద్య సేవలు చేసారు. శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ వారిచే రోగులకు కంటి పరీక్షలు జరిపారు. ఈ శిభిరంలో ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, గ్రామీణ వైద్యుల సంఘం బాధ్యులు మహమ్మద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, తానీషా రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధరరావు సేవా కమిటి బాధ్యులు సిపిఎం జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరీ, ఏలూరి కోదండరామారావు, కందరబోయిన నాగేశ్వరరావు, మంకెనపల్లి నర్సింహరావు, వల్లంచెట్ల భాస్కరరావు, సామాల మల్లిఖార్జున్, ఉజ్వల, కూచిపూడి శ్రీదేవి, వసుందర ఒకేషనల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న బీజేపీ నాయకులు

***బచ్చన్నపేట, మార్చి12 ప్రభాతవార్త :***
మన్‌సాన్‌పల్లి గ్రామంలో దుర్గామాతను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, సద్ది సోమిరెడ్డి నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల నవీన్‌కుమార్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు లేక పునాదుల్లోనే నిలిచిన డబుల్ ఇండ్లు

- ఇళ్లు ఇప్పిస్తానతమనని అధికారులు మాయమాటలు చెప్పారు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థల దాత
- ఏళ్లు గడుస్తున్నా ఇల్లు లేదు... జీవనాధారమైన భూమి లేదు

చంద్రుగొండ, మార్చి 12 – ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేదవాళ్ల కోసం డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి పేదలకు ఇస్తున్నారు. అందులోనే భాగంగా మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే కొన్ని డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి ఉన్నారు. మరికొన్ని పునాదుల్లోనే నిలిచిపోయాయి. సంవత్సరాలు గడుస్తున్నా సదరు గుత్తేదారుడు పనులు చేపట్టకపోవడంతో పేదల ఇండ్ల కోసం భూమి ఇచ్చిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇచ్చిన భూమిని సైతం తిరిగి స్వాధీన పర్చుకునేందుకు భూ పట్టాదారుడు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ సత్యనారాయణపురం గ్రామంలో 40 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు గత రెండు సంవత్సరాల క్రితం మంజూరు కాగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో అధికారులు, గ్రామ పెద్దలు కలిసి రేపల్లెవాడ వెళ్లే రోడ్డు వెంట ఉన్న బచ్చలి నరసింహారావు అనే వ్యక్తికి వైఎస్ రాజశేఖర్ సీఎంగా ఉన్న సమయంలో జారి చేసిన పట్టా పొందిన భూమిని ఇవ్వాలని, అందుకు ప్రతిఫలంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలోనే నరసింహారావుతో పాటు అతని కుమారుడు మధు ఇరువురికి ఇళ్లు ఇచ్చే విధంగా అధికారులు, గ్రామస్తులు తీర్మానం చేశారు. ఈ మేరకు నరసింహారావుకు ఉన్న ఎకరం పది కుంటల భూమిని అధికారులకు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. గ్రామానికి మొత్తం 40 ఇండ్లు మంజూరు కాగా ముందుగా 20 ఇళ్లను నిర్మించేందుకు పనులు చేపట్టారు. కొన్ని బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్నాయి. మరికొన్ని భూమిలోనే ఉన్నాయి. బిల్లులు రావడం లేదని పనులు నిలిపివేయడంతో ఇప్పటికే సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు నిలిచిపోవడంతో దానికి





తోడుగా ఈ మధ్య కాలంలో సత్యనారాయణపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లను అధికారులు రద్దు చేస్తున్నట్లు వార్తలు పుకార్లు షికార్లు చేయడంతో స్థల దాతలు మరింత ఆందోళన చెందుతున్నారు. అసలు ఆ ఇండ్లను కడతారా లేక కట్టరా తెలియని అయోమయంలో గ్రామ గిరిజనులు ఉన్నారు. ఇదిలా ఉండగా ఉండటానికి ఇల్లు కూడా సరిగా లేక రేకుల షెడ్డులో తలదాచుకుంటున్న నరసిహారావు ఉన్న ఎకరం భూమిని కోల్పోయాడు. కనీసం ఉండటానికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు వార్తా విలేఖరికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. గ్రామ పెద్దలు, అధికారులు మాకు మాయమాటలు చెప్పి ఉనన భూమిని లాక్కున్నారు. గ్రామం అభివృద్ధి చెందుతుందని అనుకున్నాం దీంతో పాటు నాకు ఉండటానికి ఇల్లు వస్తుందని ఆశపడ్డాను. కానీ ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణం జరగలేదు. అయితే వారం పది రోజుల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టకపోతే తామే మొత్తం క్లీన్ చేసి భూమిని స్వాధీన పర్చుకుంటామని స్థల దాత వివరించాడు. వెంటనే అధికారులు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు చేట్టాలని, పేదలకు ఇళ్లు ఇవ్వాలని రాజకీయ నాయకులు కోరుతున్నారు.

**- పనులు చేపడతారా.. పునాదులు తొలగించమంటారా: బచ్చల మధు, స్థలదాత తనయుడు**

గ్రామం అభివృద్ధి చెందుతుందని ఉన్న ఎకరం భూమిని ప్రభుత్వానికి ఇచ్చాము. సంవత్సరాలు గడుస్తున్నా పునాదుల్లోనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఉండటంతో అసలు నిర్మిస్తారా లేకపోతే ఉన్న పునాదులు తొలగించమంటారా అని స్థలదాత తనయుడు మధు అన్నారు. ఉన్న ఎకరం భూమిని ప్రభుత్వ అభివృద్ధికి ఇస్తే ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉన్న పునాదులను తొలగించి భూమిని స్వాధీనం చేసుకుంటామని మధు మీడియా ద్వారా తెలిపారు. త్వరలోనే ఇండ్లను నిర్మించి పేదలకు ఇవ్వకపోతే చెప్పినట్లుగానే పునాదులు తొలగించి వ్యవసాయం చేసుకుంటామని మధు అన్నారు.

**- గ్రామం అభివృద్ధి చెందుతుందని రైతుని ఇప్పించాం : గ్రామం పెద్ద విశ్వేశ్వరరావు**

గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ భూమి లేకపోయినా పట్టా భూమి దారుడిని ఒప్పించి ఉన్న ఎకరానికి భూమిని ప్రభుత్వానికి ఇప్పించి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మిస్తున్న నరకమలో బిల్లులు రావడం లేదని గుత్తేదారుడు పనులు మానేయడంతో అదే విధంగా ఈ మధ్య కాలంలో ఈ ఇండ్లను క్యాన్సిల్ చేస్తున్నట్లు పుకార్లు వినబడుతున్నాయి. దీంతో ఎంత వరకు వాస్తవం ఉందో తెలియదు. కానీ అధికారులు స్పందించి త్వరలోనే ఇండ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తారని కోరారు.

**- ఏఈని వివరణ కోరగా...**

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల బిల్లుల జాపనయం జరిగిన మాట వాస్తవమే. త్వరలోనే బిల్లులు గుత్తేదారుడికి చెల్లించి మరో వారంలో పనులు మొదలుపెట్టి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా సత్యనారాయణపురంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు క్యాన్సిల్ అయినట్లు వస్తున్న వార్తలను అసత్య ప్రచారాలన్నారు. గుత్తేదారుడితో మాట్లాడి దగ్గరుండి త్వరలోనే పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని వివరణ ఇచ్చారు.

# నా దృష్టిలో ప్రజా సేవే రాజకీయం

- మనమందరం ఈ లోకంలో టూరిస్టులమే
- 365 రోజులూ మహిళా దినోత్సవాలే
- జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా శక్తి సాధికారత అవార్డులు
- హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు

కొత్తగూడెం, మార్చి 12 – ప్రభాతవార్త: నేను రాజకీయాల్లోనే ఉన్నాను... నా దృష్టిలో ప్రజా సేవే రాజకీయం అని, మనమందరం ఈ లోకంలో టూరిస్టులమేనని, ప్రతీ రోజు మహిళా దినోత్సవమేనని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా శక్తి సాధికారత అవార్డులను డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతీ మహిళా మూర్తులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి,




ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టుమిషన్లు పంపిణీ, తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ నిర్వహణ, సంక్రాంతి పండుగ సందర్భంగా సెల్ఫీ విత్ రంగోలి అనే వినూత్న ముగ్గుల పోటీ నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, అనేక మంది మహిళలు కృషి చేస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని, వారి సేవలు గుర్తించి వారిని గౌరవించి, మరిన్ని సేవలందించేందుకు విధంగా అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చావు, పుట్టుకలు మధ్య ఉన్న చిన్న ప్రయాణమే జీవితం, ఈ చిన్న జీవితాన్ని ఆనందమయంగా చేసుకున్నప్పుడే జీవితాన్ని సార్థకత చేకూరుతుందన్నారు. అటువంటి సార్థకత చేకూర్చడంలో స్త్రీ పాత్ర అనన్యసామాన్యమైందని అన్నారు. ఆకాశంలో సగం, అవనిలో సగం అయిన మహిళలకు అవకాశాల్లో సగం మాత్రం అడగటం లేదని, ఆ దిశగా ఎందరో మహిళలు కృషి చేస్తున్నారని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన అటువంటి మహిళలను సత్కరించి, ప్రోత్స హించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రజా నాకానికి మరీ ముఖ్యంగా మహిళలకు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకునే ఏ చిన్న అవకాశాన్ని వదులుకోనని తెలియ జేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని కార్య క్రమాలు చేపడతామని, వాటికి అందరి సహ కారం కావాలన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళా మణులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అవార్డులను అందించారు.

# దీన్ దయాల్ పండిత్ సిద్ధాంతాన్ని మరిచిన బీజేపీ

-ఎంఆర్‌పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి : హిందువులకు ఆరాధ్య దైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి ,భద్రాద్రి శ్రీ రాముడు సాక్షిగా వర్గీకరణ పై మాట ఇచ్చి తప్పిన బీజేపీ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల ఆకాంక్షన వర్గీకరణపై నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న బీజేపీకి మాదిగల నుంచి ప్రతిఘటన తప్పదని ఏప్రిల్ 4న హైదరాబాద్ ముట్టడి జయప్రదం చేయాలని బొర్రా బిక్షపతి మాదిగ అన్నారు. ముందుగా మాదిగల సంగ్రామ యాత్ర కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ నందుగల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రారంభం అయిన సుజాతనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూల మాలవేసిన అనంతరం యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ.. 4వ రోజు మాదిగల సంగ్రామ పాదయాత్ర కొత్తగూడెం నుండి సుజాత నగర్ చేరుకుంటుందని, జాతీయ అధికార ప్రతినిధి బుర్ర బిక్షపతి మాదిగ అన్నారు. మాదిగల సంగ్రామ పాదయాత్ర ద్వారానే మాదిగలను అధికంగా సంఘటితం చేసి బీజేపీపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం చేయడం జరుగుతుందని, అత్యధిక జనాభా కలిగిన మాదిగలు బీజేపీ రాజకీయ పతనమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో భద్రాద్రి జిల్లా ఎంఎస్పి కోఆర్డినేటర్ రమణయ్య, జిల్లా ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాజా పెరియార్, నల్లట్ల వెంకన్న, యిసంపల్లి కృష్ణ, కొప్పుల తిరుపతి, కాంతారావు, పుల్లూరి కుమార్, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కూర పాటి సునీల్, కొత్తగూడెం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కనకం రవి, క్రాంతి, నరసిం హారావు, సురేష్, ఎంఎస్‌పి నాయకులు, మహిళా నాయకురాలు గుర్రం నాగమణి, మేకల లత, మిరియాల రమాదేవి, తెల్లం సమ్మక్క, సుజాత నగర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మార్చి 20 నుంచి 30 వరకు పోలీస్ యాక్ట్ అమలు

- సీపీ విష్ణు ఎస్. వారియర్

ఖమ్మం క్రైం, మార్చి 12 ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మార్చి 13వ తేదీ నుండి 2023 మార్చి 20 వరకు ఖమ్మం కమీషనరేట్ పరిధిలో 30 వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంక్షలు అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. గుంపులుగా తిరగడం నిషేధం ఉన్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30 వరకు పోలీస్



యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. నివాస, వాణిజ్య ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో, పగటి, రాత్రి సమయాల్లో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డీజేలతో ఊరేగింపులు చేస్తూ పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న డీజేలకు అనుమతి లేదని తెలిపారు. ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్ 2016 ఐపీసీ 188, యు/ఎస్ 76 ప్రకారం శిక్షకు బాధ్యత వహిస్తారని అన్నారు.